
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
16
ఆదివారం 7 జనవరి 2018

ఉత్సాహంగా..


వీఎస్‌యూ భవనాల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు నాయుడు

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం జరిపిన జిల్లా పర్యటన విజయవంతం అయింది. పర్యటన ఆద్యంతం ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగింది. మొదట వీఎస్‌యూ భవనాలను ప్రారంభించిన సీఎం, అనంతరం కోడూరుపాడు జన్మభూమి సభలో మాట్లాడారు. హెలిప్యాడ్ నుంచి సభాస్థలికి వెళ్లే బస్సులో పార్టీ జిల్లా నేతలతో ముచ్చటించారు. ఈ పర్యటనలో ప్రత్యేకత ఏమిటంటే



కోడూరుపాడు సభలో అంగన్‌వాడీ చిన్నారులతో సరదాగా మాట్లాడి, వారి ముద్దు మాటలకు మురిసిపోయారు. అంతేకాదు.. అంగన్‌వాడీ కేంద్రానికి, అక్కడి టీచర్‌కు వరాలు కురిపించారు. ఎక్కడెక్కడ ఏమన్నారంటే..

వీఎస్‌యూ సభలో...

వర్సిటీకి రూ.50 కోట్లు

- ఎక్స్‌పర్ట్ కమిటీ ఏర్పాటు
- నెల్లూరీయులు మేధావులు
- సంపద కన్నా జ్ఞానం గొప్పది
- విద్యార్థులతో సీఎం
- నూతన భవనాల ప్రారంభం

16

జిల్లా నాయకులతో..

నీళ్లు ఎక్కడున్నాయ్...!

- పంటలు పెడుతుంటే ఏం చేస్తున్నారు?
- ప్రశ్నించిన సీఎం
- మీ కాళ్లు పట్టుకుంటా నీళ్లు ఇవ్వండి : పాశిం
- పులికాట్ ముఖ ద్వారాల కోసం రూ.48 కోట్లు
- ఏరియల్ సర్వే

14



కోడూరుపాడు సభలో..

బకింగ్‌హాంను పునరుద్ధరిస్తాం..

- వచ్చే ఏడాది మార్చికి దగదర్తిలో విమానాశ్రయం
- కృష్ణపట్నం పోర్టుతో ఇప్పటికే అభివృద్ధి పరుగులు
- రూరల్‌కు 2వేల పక్కా ఇళ్లు
- నెల్లూరుకు రింగ్ రోడ్డు
- పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు
- ముఖ్యమంత్రి వరాలు

8



6

నేటి నుంచి

పక్షుల పండుగ

- మూడురోజుల పాటు నిర్వహణ
- నలుగురు మంత్రుల రాక
- ముస్తాబైన సూళ్లూరుపేట,నేలపట్టు
- ఫెస్టివల్‌కు వెల్‌కం : వలస పక్షులు
- పులికాట్‌ను కాపాడాలంటూ వేడుకోలు

వినూత్నం



● వింత దూడ జననం

కల్లూరు పల్లిపాళెం(వాకాడు) జనవరి 6: కల్లూరు పల్లిపాళెం గ్రామంలోని గండవరం వెంకటేశ్వర్లుకు చెందిన గేదె శుక్రవారం సాయంత్రం కాళ్ళు లేని ఓ వింత దూడకు జన్మనిచ్చింది. కాళ్ళు లేనప్పటికీ ఆ దూడ ఆరోగ్యంగా ఉంది. జన్యుపరమైన లోపం కారణంగా ఇలా జన్మించిందని బాలిరెడ్డిపాళెం పశువైద్యుడు ఉదయచైతన్య తెలిపారు. ఈ వింత దూడను చూసేందుకు చుట్టు పక్కల వారు తరలి వచ్చారు.



● కర్రలే స్తంభాలు

ఈ చిత్రం నెల్లూరురూరల్ మండలం పాతవెల్లంటి గ్రామ పొలాల్లోనిది. రబీ వ్యవసాయ సీజన్‌లో రైతులకు కరెంట్ కష్టాలొచ్చి పడ్డాయి. విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో ఇదిగో ఇలా కర్రలపై కరెంట్ వైర్లను లాగి మోటార్లకు కనెక్షన్ చేసుకున్నారు. కర్రలు కిందకు వరిగినా.. విద్యుత్ వైర్లు తెగినా జరిగే ప్రమాదం అంతా ఇంతా కాదు. నెల్లూరు - తాటిపర్తి రహదారి పక్కనే ఉన్న పొలాల్లో ఇలాంటివి ఎన్నో దృశ్యాలు ఎన్నో. విద్యుత్ శాఖ అధికారులు మాకెందుకులే అంటూ వ్యవహరిస్తున్నారు. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ఈ చిత్రం.

- నెల్లూరు రూరల్



● సృజన రూపంగా పులికాట్ పక్షులు

గూడూరు(రూరల్), జనవరి 6: ప్రకృతి ధర్మాలను పాటించినపుడే పక్షుల పండుగను ఆనందంగా జరుపుకోగలమని మండల పరిధిలోని నెర్నూరు ప్రాథమికోన్నత పాఠశాల తెలుగుపండిట్ కొండూరు వెంకటేశ్వర్లురాజు అన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా స్థానిక పాఠశాలలో పులికాట్ పక్షుల చిత్రాన్ని టీకప్పు పేపరుతో రూపొందించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ ధర్మానికి, మానసిక వికాసానికి పక్షుల పండుగ అద్దం పడుతుందన్నారు.

ఆన్‌లైన్‌లో కొనుగోళ్లకు ఆదరణ

» పల్లెల్లోనూ బట్వాడా కేంద్రాలు

» పండుగ సామగ్రి సైతం లభ్యం



ఆన్‌లైన్‌లో వచ్చిన వస్తువుల పార్శిళ్లు

రాపూరు, జనవరి 6: పల్లెల్లోనూ ఆన్‌లైన్ కొనుగోళ్లు ఊపందుకున్నాయి. చేతిలో ఉన్న సెల్‌ఫోన్‌లోనే తమకు ఇష్టం వచ్చిన వస్తువులను బుక్ చేసుకోవడం.. తమకు కావాల్సిన ధరకే వస్తుండడం... ఆ వస్తువు కాస్తా తమ గుమ్మం వద్దకే రావడం... ఆపై నగదు చెల్లించడం... అన్నింటికి మించి తీసుకున్న వస్తువు నచ్చకున్నా.. సైజ్ లేకున్నా తక్షణమే ఆ పార్శిల్‌ను వెనుకకు పంపి, దాని స్థానంలోనే మరో వస్తువును బుక్ చేసుకునే వెసులుబాటు ఉండడంతో అన్ని వర్గాల ప్రజలు ఆన్‌లైన్ కొనుగోళ్లపై ఆసక్తిని కనబరుస్తున్నారు.

● పల్లెల్లోనూ పంపిణీ కేంద్రాలు

పల్లెల్లో సైతం ఒక్కసారిగా ఆన్‌లైన్ కొనుగోళ్లు పెరిగిపోవడంతో పలు కంపెనీలు మండల కేంద్రాల్లోనే తమ బట్వాడా కేంద్రాలను ఏర్పాటుచేసి సేవలను మరింత చేరువ చేస్తున్నాయి. దీంతో ఆన్‌లైన్ వ్యాపారం మూడు నోట్లు - ఆరు పార్శిళ్లుగా సాగుతోంది. ఒకరిని చూసి మరొకరు ఈ ఆన్‌లైన్ కొనుగోళ్ల వైపు తమ దృష్టిని సారిస్తున్నారు. నేటి పండుగ వేళ ఈ వ్యాపారంలో స్థానికంగా దొరికే వస్తువులతో పాటు దేశ, విదేశీ వస్తువులను కొనుగోలు చేసే అవకాశం ఉంది. దీంతో వ్యాపారం కాస్తా జోరుగా సాగుతోంది. గతంలో వారానికి ఒక్కరోజు పార్శిల్‌తో వచ్చే వాహనాలు నేడు రోజూ వస్తున్నాయంటూ వ్యాపారం ఏ స్థాయికి ఉందో చెప్పవచ్చు. గతంలో దూర ప్రాంతాలకు వెళ్లి కొనుగోలు చేయాల్సి వచ్చేది. దీనికి తోడు జేబు కాస్తా చిల్లి పడితే బజారుకు వెళ్లకుండా ఊసూరుమంటూ ఇంటి ముఖం పట్టాల్సి వచ్చేది. నేడు ఇంటికి వచ్చిన వస్తువును కళ్లారా చూసి నగదు చెల్లించే అవకాశం ఉండడంతో ఈ వ్యాపారం దూసుకెళుతున్నది.



పెరిగిన వ్యాపారం

ఆన్‌లైన్ వ్యాపారం బాగా పెరిగింది. కేంద్రం ప్రారంభించిన రోజుల్లో తక్కువగా పార్శిళ్లు వచ్చేవి. నేడు భారీగా వస్తున్నాయి. ఇంటి వద్దకే వెళ్లి పార్శిళ్లు అందిస్తున్నాం. కొంతమంది యువత కేంద్రం వద్దకే వచ్చి వాటిని తీసుకెళుతున్నారు. సామాన్యుల నుంచి పెద్దల వరకూ అన్ని వర్గాల వారికి వారి వారి స్థోమతకు తగ్గట్టు దొరకు తుండడంతో వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతుంది.

- షరీఫ్, ఈకామ్ సూపర్‌వైజరు



శ్రీమద్రమారమణ

గోవిందో.. హరి !



వెంకటగిరి(టౌన్): జనవరి 6: ధనుర్మాసం వచ్చిందంటే చాలు సూర్యోదయానికి ముందే హరిలో రంగ హరి.. శ్రీమద్రమారమణ.. గోవిందో హరి.. అంటూ చేతిలో చిడతలు, తంబూరావాయిస్తూ తలపై అక్షయపాత్రతో ప్రత్యక్షమవుతారు హరిదాసులు. సంక్రాంతి నెలలో మనకు కనిపించే గొప్ప సంప్రదాయాల్లో హరిదాసు గానం ఒకటి. పూర్వం పల్లె, పట్టణం తేడా లేకుండా తెల్లవారుజామునే ముంగిట ముగ్గులేసే సమయానికి పురవీధుల్లో కీర్తనలను ఆలపిస్తూ వచ్చేవారు. భక్తి గీతాలను అలా పాడుకుంటూ సాగిపోవడం... ఎవరైనా ధన, ధాన్యాలను ఇస్తే స్వీకరించడం వారి సంప్రదాయం.

ఎలా వచ్చిందంటే..

ఈ సంప్రదాయం ఎలా వచ్చిందంటే.. ఓ గాథ ప్రచారంలో ఉంది. శ్రీరాముడి రాజ్యంలో చింతలు లేవు. కరువు కాటకాలు రావు. దానధర్మాలు చేద్దామన్నా పుచ్చుకునేవారే కరువయ్యారని ప్రజలు ధర్మదేవతను ఆడిపోసుకునేవారట. అది విన్న వేగులు హరినామాన్ని గానం చేసే గాయకులను రాజ్యంలో తిరగాడేలా చేశారని, వారే నేడు గాయకులను రాజ్యంలో తిరగాడేలా చేశారని, వారే నేడు కన్పించే హరిదాసులని చెబుతుంటారు.

హరిదాసంటే..

హరిదాసు అంటే... హరిదాసు అనగా పర మాత్మ. మనుషులు ఇచ్చే దానధర్మాలు అందుకుని వారికి ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలు కలగాలని దీవించేవారే హరిదాసులు. నెల పాటు హరినామాన్ని గానం చేసి సందుకు చివరి రోజున ఇచ్చే ధన,ధాన్యాలను, వస్త్రదానాలను స్వీకరిస్తారు. సూర్యభగవానుడు ప్రసాదించిన అక్షయపాత్రగా వారి శిరస్సుపై ధరించే పంచలోహ పాత్రగా భావిస్తారు.

ఆదరణేదీ?

నేటి ఆధునిక కాలంలో హరిదాసుల ఉనికి కరువవుతోంది. ఆదరణ లేక పల్లెల్లో సైతం వీరు కనుమరుగవుతున్నారు. సంప్రదాయ బద్ధంగా వస్తున్న ఈ హరికథా గానాన్ని నేటి యువతరం నేర్చుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. సామాజికంగా, ఆర్థికంగా అట్టడుగు వర్గానికి చెందిన తమ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని హరిదాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ముగిసిన జాతీయ టెన్నిస్ పోటీలు

» బాలుర విజేత భూపతి శక్తివేల్ (తమిళనాడు)

» బాలికల విజేత లక్ష్మీసాహితీరెడ్డి (ఏపీ)



ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నుంచి ట్రోఫీ నగదు బహుమతి అందుకుంటున్న బాలికల టెన్నిస్ జాతీయ విన్నర్ లక్ష్మీ సాహితీరెడ్డి



ట్రోఫీ నగదు బహుమతి అందుకుంటున్న బాలుర టెన్నిస్ జాతీయ విన్నర్ భూపతి శక్తివేల్

కావలిటౌన్, జనవరి6: కావలి పట్టణంలో విశ్వోదయ టెక్నికల్ అకాడమి ఆధ్వర్యంలో 6 రోజుల నుంచి జరుగుతున్న డీఆర్ మెమోరియల్ అండర్-16 జాతీయ టెన్నిస్ టోర్నమెంట్ శనివారంతో ముగిసింది. బాలుర విభాగంలో తమిళనాడుకు చెందిన భూపతి శక్తివేల్, బాలికల విభాగంలో ఆంధ్రాకు చెందిన లక్ష్మీసాహితీరెడ్డి విజేతలుగా నిలిచారు. విశ్వోదయ టెక్నికల్ అకాడమి చైర్మన్ దొడ్ల విద్యాధర్‌కుమార్‌రెడ్డి పర్య వేక్షణలో పోటీలు జరిగాయి. శుక్రవారం జరిగిన బాల బాలికల ఫైనల్స్ పోటీల్లో ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే రామి రెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి పాల్గొని విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జాతీయస్థాయి పోటీలు కావలి వంటి చిన్న పట్టణంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు, ప్రతిభా పత్రాలు, బాల బాలికల విభాగాల్లో విజేతలకు రెండు లక్షల రూపాయలు నగదు ప్రోత్సాహ బహుమతులు అందించారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు జాతీయస్థాయి పోటీలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. టోర్నమెంట్ కమిటీ డైరెక్టర్ దొడ్ల లిఖిత్‌రెడ్డి, ఆర్గనైజర్, అనుమలశెట్టి రామకృష్ణ విజయ శంకర్‌రెడ్డి, చీఫ్ రెఫరీ సోమనాథన్ అతిథులుగా పాల్గొని విజేతలను అభినందించారు. అంపైర్లుగా ప్రసాద్‌రెడ్డి, మాల్యాద్రి, రామకృష్ణ, కోటేశ్వ రమ్మ, షరీఫ్, సుకుమార్, భాస్కర్ తదితరులు వ్యవహరించారు.

ఫైనల్స్ విజేతలు

బాలికల ఫైనల్స్‌పోటీల్లో ఆంధ్రాకు చెందిన లక్ష్మీసాహితీరెడ్డి తెలంగాణాకు చెందిన సంస్కృతి దమేరాపై 6-3, 6-3 స్కోరు తేడాతో విజయం సాధించి జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. రన్నర్‌గా సంస్కృతి దమేరా నిలిచింది. బాలుర ఫైనల్స్ పోటీల్లో తమిళనాడుకు చెందిన భూపతి శక్తివేల్, గుజరాత్‌కు చెందిన మెహిత్‌బాండిడేపై 6-2, 6-2 స్కోరు తేడాతో గెలుపొందారు. దీంతో భూపతి శక్తివేల్ జాతీయ బాలుర ఛాంపియన్‌గా, రన్నర్‌గా మోహిత్ బాండిడే నిలిచారు.

వెంకయ్యస్వామి ప్రియ శిష్యుడు

'మాకాణి' కన్నుమూత



నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి), జనవరి 6 : గొలగమూడి వెంకయ్యస్వామి ప్రియశిష్యుడు, ఆధ్యాత్మికవేత్త మాకాణి వెంకటరావు (86) శనివారం వేకువ జామున వైకుంఠప్రాప్తి పొందారు. నెల్లూరు మూలాపేటలోని ఆలయ ప్రాంగణమైన ఆ క్షేత్రంలోనే ఆయన మృతి చెందినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. గొలగ మూడి వెంకయ్యస్వామికి అనుచరుడిగా, ప్రియ శిష్యుడిగా ఉంటూ వారి బోధనలను ఆదేశాలను సర్వజనావళికి తెలియజేస్తూ చేస్తుండే వారు. చివరి రోజుల్లో వెంకయ్యస్వామి వీరి ఒడిలోనే తలపెట్టుకుని చివరిశ్వాస వదిలారని చెబుతారు. తదనంతరం ఆయన మూలాపేటలో వెంకయ్యస్వామి మందిరాన్ని ఏర్పాటు చేసుకుని ఆయన బోధనలను ప్రచారం చేసేవారు. తదనంతరం కాలంలో రాష్ట్రం నలుమూలలా కూడా ప్రచారం చేసి, శిష్య బృందాన్ని కూడా పొందారు. శనివారం వేకువజామున హఠాత్తుగా మృతి చెందడంతో ఆయన శిష్యులు, అభిమానులు, కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన సతీమణి ఇదివరకే మృతి చెందారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

అలరించిన పద్య నాటకాలు

▸▸ ఏకధాటిగా ఐదు ప్రదర్శనలు ▸▸ ఆసక్తిగా తిలకించిన ప్రేక్షకులు



గయోపాఖ్యానంలోని ఓ సన్నివేశం

నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి), జనవరి 6 : ప్రముఖ రంగస్థల నటుడు, ఇంజనీరు కల్లూరు సుధాకర్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఐదు పద్య నాటకాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శనివారం సాయంత్రం ఐదు గంటల నుంచి ఈ నాటకాల ప్రదర్శన ప్రారంభించారు. గయోపాఖ్యానం, సత్యహరిశ్చంద్ర, బాలనాగమ్మ, భక్త చింతామణి, శ్రీకృష్ణ పారిజాతం నాటకాలు ఒక దానికి మించి ఒకటి పోటీగా ప్రదర్శించటంతో అభిమానులు పండుగలా ఆస్వాదించారు. పొద్దు పోయినా చలిని లెక్క చేయకుండా నాటకాభిమానులు పద్యనాటకాలను తిలకించారు. గయోపాఖ్యానంలో శ్రీ కృష్ణుడు, అర్జునుడు పాత్రధారులు కృష్ణారెడ్డి, మధు యుద్ధ సీనులో పోటా పోటీగా నటించి ప్రేక్షకుల అభినందనలు అందుకున్నారు. సత్యహరిశ్చంద్రలో హరిశ్చంద్రుడిగా కల్లూరు సుధాకర్, చంద్రమతిగా లక్ష్మీ ప్రియ, నక్షత్రుడిగా గణేష్‌లు వారణాసి ఘట్టం, బాలనాగమ్మలో ఉద్యానవనం, భక్త చింతామణిలో కనువిప్పు సన్నివేషాల పాత్రధారులు వారి వారి పాత్రలో లీనమై నటించి కళాభిమానుల హర్షధ్వానాలను అందుకున్నారు.

కళా రంగాన్ని వెనక్కితీసుకెళ్లాలి

తాను కళా ప్రేమికుడిగానే టౌన్‌హాలుకు వచ్చానని జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం కళలు ఎలా ప్రజల మధ్య జీవించి ఉన్నాయో, కళాకారులు ఎంత వైభవంగా జీవించారో అంత వైభవానికి నేడు తీసుకుపోవాలంటే మరో 50 ఏళ్ల వెనక్కి వెళ్లి కళలను బతికించుకోవాలని ఆయన పేర్కొన్నారు. నిర్వాహకుడు కల్లూరు సుధాకర్ మాట్లాడుతూ తమ గురువు పేరిశెట్ల రమణయ్య జ్ఞాపకార్థం ఈ ఐదు నాటకాలను ప్రదర్శనకు ప్రేరణ అయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాటూరు శ్రీనివాసులు, గాలి కిరణ్‌కుమార్, నెల్లూరు జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు పిన్ను గంగాధర్‌రెడ్డి, హైటెక్ రమణ, బీజేపీ నాయకుడు కర్నాటి ఆంజనేయరెడ్డి, బాబు, తమ్మినేని పాండు, రాఘవనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోనే ప్రముఖ చిత్రకారుడు, కవి డాక్టర్ శివకుమార్‌ను సంస్థ ఘనంగా సన్మానించింది.



డాక్టర్ శివకుమార్‌కు సన్మానం

ఆత్మకూరు టౌన్



చట్టసవరణకు నిరసనగా ధర్నా

ఆత్మకూరు, జనవరి 6: మోటారు వెహికల్ యాక్ట్ చట్టసవరణకు వ్యతిరేకంగా శనివారం ఆత్మకూరు స్థానిక ఆర్టీసీ డిపోలో ఎస్ డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. డిపో కార్యదర్శి మహమ్మదాలీ మాట్లాడుతూ కేంద్రం రాజ్యసభ ఆమోదానికి ఉంచిన ఎంవీ. యాక్ట్ సవరణ బిల్లు చట్టమైతే ఆర్టీసీ కనుమరుగవుతుందన్నారు.



ఆత్మకూరులో చంద్రన్న బీమా బాండ్ల పంపిణీ



సంగం : పథకాలు వివరించిన చిన్నారికి బహుమానం



చేజర్ల : యనమదలలో రుణమాఫీ బాండ్ల పంపిణీ



ఏ.సాగరం : గుడిగుంటలో మధ్యాహ్నానికే దుకాణం సర్దేస్తున్న అధికారులు

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా..

» ఆత్మకూరు టీడీపీ అధ్యక్షుడు ఆదిశేషయ్య

ఆత్మకూరు, జనవరి 6: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని టీడీపీ పట్టణాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని టెక్కె ప్రాథమిక పాఠశాల ఆవరణలో 16, 17 వార్డులకు సంబంధించి మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాగి వనమ్మ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మా ఊరు సభలో ఆయన ప్రసంగించారు. కుటుంబం, సమాజ వికాసం లక్ష్యంగా ఐదో విడత జన్మభూమి నిర్వహిస్తున్నారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు తుమ్మల చంద్రారెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, చండ్రా వెంకటసుబ్బానాయుడు, షేక్ ఖాదర్‌బాష, మున్సిపల్ ఏఈ ఎల్‌వీ .దుర్గాప్రసాద్, టౌన్‌ప్లానింగ్ అధికారి దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

» చంద్రన్న బీమా పేదలకుకీ ధీమా

చంద్రన్న బీమా పేద కుటుంబాలకు భతుకు ధీమా కల్పిస్తుందని ఏఎస్‌వో శ్రీనివాసులు, ఇన్‌చార్జి ఎంపీడీవో కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని దేపూరు, నారంపేట గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. సభల్లో వారు మాట్లాడుతూ అర్హులందరికీ పక్కా ఇళ్లు, పింఛన్లు మంజూరుకు చర్యలు చేపడుతామన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంగం, జనవరి 6: పేదల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి - మాఊరు చేపట్టిందని ఏపీఐఐసీ చైర్మన్ కృష్ణయ్య అన్నారు. శనివారం ఆయన వెంగారెడ్డిపాళెంలో జ న్మభూమి-మాఊరు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ కల్పించడం, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మహిళల ఆత్మగౌరవం కాపాడేందుకు ప్రభుత్వ ఇంటింటికీ మరుగుదొడ్డి ఉద్యమంలా చేపట్టిందన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో మండల అధికారుల బృందం, టీడీపీ నాయకుడు ఆనం ప్ర సాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మర్రిపాడులో తహసీల్దారు షఫిమాలిక్ ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు నిర్వహించారు.



ఆత్మకూరు సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఆదిశేషయ్య

అనంతసాగరం, జనవరి 6: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి సరైన వేదిక జన్మభూమి-మాఊరు అని ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. చిలకలమర్రి జన్మభూమి-మాఊరులో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు శనివారం లబ్ధిదారులకు అదికారులు పంపిణీ చేశారు. పొదుపు మహిళలను రుణమంజూరు పత్రాలు అందచేశారు. తమకు రేషన్ సరుకులు అందలేదని పలువురు అధికారుల దృష్టికి తెచ్చారు. వికలాంగుల పింఛన్ల కోసం పలువురు ధరఖాస్తు చేసుకోగా, పరిశీలించి అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆ శాఖ అధికారి భాస్కర్‌రావు నివేదిక వినిపించారు. సర్పంచు సులోచనమ్మ, వ్యవసాయశాఖాధికారి కిషోర్‌బాబు, ఆర్‌ఐ విష్ణు, పంచాయతీ కార్యదర్శి రమణరాజు, తదితరులు పాల్గొన్నారు. ఇనగలూరు జన్మభూమిలో ఈవోపీఆర్‌డీ శ్రీనివాసులు, వైద్యాధికారి హరికృష్ణ, అ ధికారులు ప్రజలనుంచి అర్జీలు తీసుకున్నారు.

మొక్కుబడిగా ముగించారు

అనంతసాగరం, జనవరి 6: అనంతసాగరం మండలం గుడిగుంట గ్రామంలో శనివారం తహసీల్దారు చెంచుకృష్ణమ్మ, సర్పంచు కొండయ్య, మండల అధికారుల ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు ముక్కుబడిగా సాగింది. భోజన విరామం అనంతరం సమావేశం ముగించుకుని అధికారులు వెళ్ళిపోయారు. ఇది ప్రజలను ఆగ్రహానికి గురి చేసింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేనందునే ఇలా తగలడిందని వారు విమర్శించారు.

వైద్యాధికారిపై ఆగ్రహం

అనంతసాగరం వైద్యాధికారి కరుణాకర్‌పై గుడిగుంట గ్రామ ప్రజలు ఆగ్రహించారు. గ్రామంలో జరిగిన జన్మభూమిలో వైద్యాధికారి కరుణాకర్ నిర్లక్ష్యదోరణితో వ్యవహరించి గ్రామస్థులు నిరక్ష్యరాస్యులని సంబోధించాడు. దీంతో ప్రజలు వైద్యాధికారి చులకనభావంతో మాట్లాడడం సరి కాదని వాగ్వాదానికి దిగారు. ఉన్నతాధికారులు, గ్రామపెద్దలు కలుగజేసుకొని గొడవ సర్దుబాటు చేశారు. వైద్యాధికారిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్థులన్నారు.

చేజర్ల, జనవరి 6: గ్రామాల్లో జరిగే జన్మభూమి-మాఊరు సభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు హమీద్, ఎంపీడీవో మాణిక్యం పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొల్లపనాయుడుపల్లి, యనమదల గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల స ్పంచులు, ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏఎస్ పేట, జనవరి 6: మండలంలోని ప్రతి ఒక్కరి సమస్య పరిష్కరించుకునేందుకు జన్మభూమి-మాఊరు వేదిక అయ్యిందని తహసీల్దారు నాగరాజు, ఎంపీడీవో రమణయ్య తెలిపారు. శనివారం వారు మండలంలోని కుప్పూరుపాడు, కొండమీదకొండూరు గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి నిర్వహించారు. వారు మాట్లాడుతూ రేషన్, పింఛన్, ఆధార్, తదితర సమస్యలపై అర్జీలు అందించవచ్చన్నారు. ఈ అర్జీలను త్వరలో పరిష్కరిస్తామన్నారు. అనంతరం గర్భిణులకు పౌష్టికాహారం అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడు, జనవరి 6: మండలంలో జన్మభూమి- మాఊరు గ్రామ సభలు కొనసాగుతున్నాయి. శనివారం మండలపరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో భీమవరంలో 28, అల్లంపాడులో 50, చిలకపాడులో 18 అర్జీలు అధికారులు స్వీకరించారు.. ఇర్లపాడులో రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వని గ్రామసభలు ఎందుకని ప్రజలు అధికారులను నిలదీశారు. అర్జీలలో ప్రధానంగా పింఛన్లు, రేషన్‌కార్డులు, తదితర భూ సమస్యలవి ఉన్నాయి.

» సమాధానం చెప్పలేక..

గ్రామసభల్లో రెవెన్యూ సమస్యలపై ప్రజలు అధికారులను నిలదీస్తున్నారని సమాధానం చెప్పలేక అల్లాడి పోతున్నామని పలువురు అధికారులు వాపోతున్నారు. తహసీల్దారు కూడా సమస్యాత్మక గ్రామాలైన ఇర్లపాడు, పొంగూరు, పడమటినాయుడుపల్లి, పల్లవోలు తదితర గ్రామాలకు వెళ్లలేమనడంతో షెడ్యూలును మార్పుచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పద్మావతి, ఎంపీడీవో చంద్రశేఖర్, డీటీ రవికుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు, స్థానికనేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి వినతుల వెల్లువ

నెల్లూరు(సాంస్కృతికం), జనవరి 6 : జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతులు వెల్లువెత్తాయి. టీడీపీ నాయకులు, ప్రజలు ఆయనకు వినతి పత్రాలు సమర్పించారు.

● జిల్లా గ్రంథాలయ సంస్థ భవనానికి వందేళ్లు దాటిందని, శిథిలావస్థలో ఉన్న ఆ భవన పునర్నిర్మాణానికి రూ.3కోట్లు మంజూరు చేయాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ కిలారి వెంకట స్వామి నాయుడు కోరారు. అద్దె భవనాల్లో ఉన్న గ్రంథాలయాలకు స్థలాలు, భవనాలు మంజూరు చేయాలని, సిబ్బంది కొరత తీర్చాలని, సెస్సు బకాయిలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

● నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రైల్వే ట్రాకులపై ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసు లురెడ్డి సీఎంను కోరారు. కొండాయపాళెంగేటు, భక్తవత్సల నగర్, తదితర చోట్ల ఫ్లైఓవర్ల అవసరం ఉందన్నారు. కొండాయపాళెం గేటువద్ద వంతెన నిర్మాణానికి రూ.45 కోట్లు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు.



సీఎంకు వెండి నాగలి బహూకరించిన డీసీసీబీ పాలకులు

» వెండినాగలి బహూకరణ

ముఖ్యమంత్రికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, వైస్ చైర్మన్ నల్లపురెడ్డి జగన్మోహన్‌రెడ్డి, డైరెక్టర్ బుర్లా వెంకటేశ్వర్లుగౌడ్ తదితరులు మూడు కిలోల వెండి తో తయారు చేయించిన నాగలిని బహూకరించారు. ఇటీవల జరిగిన బ్యాంకు శతజయంతి వేడుకలకు ముఖ్యమంత్రి వస్తారని ఈ జ్ఞాపిక తయారు చేయించారు. ఆ కార్యక్ర మానికి సీఎం రాలేక పోయినందున శనివారం అందజేశారు.

సర్వమానవాళి సంక్షేమమే పీవీహెచ్ లక్ష్యం

నెల్లూరు(సాంస్కృతికం), జనవరి 6 : మనలోని రుగ్మతలనే కాకుండా ఇతరులలోని రుగ్మతలను స్వయం శిక్షణ ద్వారా నయం చేయడమే ప్రాణ వైలెట్ హీలింగ్ (పీవీహెచ్) అని మలేషియాకు చెందిన పీ శివ తెలిపారు. నగరం లోని సుజాతమ్మకాలనీలో గల అష్టలక్ష్మి ఆలయ కల్యాణ మండపంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటకతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన హీలింగ్ శిక్షకు లకు రెండు రోజులపాటు జరిగే శిక్షణను శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణ వైలెట్ హీలింగ్ అంటే ఒక శక్తి అని, దాన్ని గుర్తించడమే అద్భుతమని చెప్పారు. సర్వమానవాళి సంక్షేమమే పీవీహెచ్ లక్ష్యమన్నారు. ఆరోగ్యం మానవుడి జన్మహక్కని, దీన్ని కులాలు, మతాలు, దేశాలకు అతీతంగా అందరికీ అందించాలన్నదే తమ ధ్యేయమని చెప్పారు. శరీరంలోని చక్రాలు, నాడి పనితీరు కనుగొనడం, స్వయం శక్తి ద్వారా రోగాలు నయం చేసుకోవడమే ఈ హీలింగ్ విధానమన్నారు. ఈ వి దానాన్ని శిక్షకులకు ప్రయోగాత్మకంగా తెలిపారు. తలనొప్పి, చెవినొప్పి, కడుపునొప్పితో పాటు స్త్రీలకు సంబంధించి మరి కొన్ని రుగ్మతలను హీలింగ్ ద్వారా నయం చేసి చూపించారు. ఈ కార్యక్రమాన్ని పతంజలి యోగ్ పీఠ్ నెల్లూరు శాఖ నిర్వాహకుడు బీ విజయకుమార్‌రెడ్డి, నరసరావుపేటకు చెందిన ఐ విజయ భాస్కర్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో శిక్షకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఆదివారం కొనసాగనున్నది.



ఉపన్యసిస్తున్న శివ

సావిత్రిబాయి పూలే జయంతి



చేజర్ల, జనవరి 6: స్థానిక జడ్పీ హైస్కూల్‌లో శనివారం సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు. మండలంలోని 12 మంది ఉపాధ్యాయినులను సత్కరించారు. యూటీఎఫ్ రాష్ట్ర మహిళ కార్యదర్శి శ్రీదేవి సావిత్రిబాయి పూలే సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో సల్మాన్‌షరీన్, కళాధర్, రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అటకెక్కిన సేంద్రియ ఎరువు తయారీ

- నిరుపయోగంగా కంపోస్టు తొట్టెలు
- లక్ష్యానికి దురంగా పథకం
- వానపాములు సరఫరా చేయని అధికారులు
- రైతుకు అందని కంపోస్టు ఎరువు



నిరుపయోగంగా వర్మీకంపోస్టు ఎరువు తయారీ తొట్టెలు

చేజర్ల, జనవరి 6: వర్మీకంపోస్టు యూనిట్లతో సేంద్రియ ఎరువు తయారు చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయం. సేంద్రియ సాగుకు ఉద్దేశించిన వర్మీకం పోస్టు తయారీ లక్ష్యాన్ని చేరడంలేదు. క్షేత్రస్థాయిలో తొట్టెలు నిర్మించి వదిలేశారు. దీంతో ఎరువు రైతుకు అందడం లేదు. మండలంలో గత ఏడాది 70 వర్మీకంపోస్టు యూనిట్లు, ఈ ఏడాది 50 యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఉపాధిహామీ పథకం, వెలుగు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వీటిని ఏర్పాటు చేయాల్సి ఉంది. గ్రామాల్లో వర్మీకంపోస్టు తొట్టెల నిర్మాణానికి 21,050 నిధులు కేటాయించారు. వీటిని వినియోగిస్తే పంటలకు అవసరమైన సేంద్రియ ఎరువు తయారవుతుంది. అయితే క్షేత్రస్థాయిలో నిర్మించిన తొట్టెలో ఎరువు తయారీకి అవసరమైన పేడ, ఇతర వ్యర్థాలతో పాటు వానపాముల సరఫరాను వెలుగు శాఖ మరిచింది.. రైతులకు అవగాహన కల్పించకపోవడంతో కంపోస్టు తొట్టెలు నిరూపయోగమయ్యాయి.

వానపాములు సరఫరా చేయాలి



యూనిట్ ఏర్పాటు చేసుకున్నా వానపాములు సరఫరా లేకపోవడంతో నిరుపయోగమైంది. దీంతో ఎరువు తయారీ మందగించింది. వానపాములను అధికారులు అందిస్తే సేంద్రియ ఎరువు తయారు చేసుకుంటాం.

- పోనంకి బాబు, రైతు, ఓబులాయిపల్లి

అవగాహన కల్పించడంలేదు



ప్రభుత్వం పథకాలపై గ్రామాల్లోని రైతులకు అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడంలేదు. వర్మీకంపోస్టు యూనిట్లపై తమను కలిసిన వారికి తప్ప అధికారులు గ్రామాల్లో ప్రచారం చేయడం

- వీరరాఘవరెడ్డి, రైతు, చేజర్ల

అవగాహన కల్పిస్తున్నాం



మండలంలో వర్మీకంపోస్టు ఎరువు తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటివరకు ఏడాది 70 యూనిట్లు పూర్తయ్యాయి. కొత్తగా మరో 50 మంజూరయ్యాయి. రైతులు యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకుంటాం.

- హరి, 'ఉపాధి' ఏపీవో, చేజర్ల

నేడు 5కే పరుగు పోటీ

సంగం, జనవరి 6: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో జన్మభూమి-మాఊరులో భాగంగా ఆదివారం ఉదయం గం. 6-30 నుంచి 7-30 మధ్య 5కె పరుగు పోటీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రఫిఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగినవారు పాల్గొనవచ్చన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారని ఆయన తెలిపారు.

ఆటలతో ఆరోగ్యం

ఏఎస్‌పేట, జనవరి 6: రోజూ ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని వైసీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ కాలేషా తెలిపారు. శనివారం ఆయన ఏఎస్‌పేటలో కే.ఎన్.ఆర్. ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్‌టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఆటలు అవసరమన్నారు. ప్రతి రోజూ ఆటలు ఆడడంతో దేహదారుఢ్యం మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు. అనంతరం టోర్నమెంట్‌ను ప్రారంభించారు.

గుట్కాల స్వాధీనం

నెల్లూరు (క్రైం) జనవరి 6 : నిషేధిత గుట్కాలను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి ఐదు బస్తాల గుట్కాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బారాషహీద్ దర్గా సమీపంలో గుట్కాలు తరలిస్తున్నారన్న సమాచారంతో ఒకటో నగర ఎస్ఐ ఎస్కే కరిముల్లా ఆ ప్రాంతంలోని ఓ ఇంటిలో తనిఖీ చేశారు. టీపీ గూడూరుకు చెందిన కోవూరు శివ, నెల్లూరుకు చెందిన బైనబోయిన పండు, ప్రసాద్, జయరాజ్ ఉండగా వీరిలో పండు, జయరాజ్ పోలీసులపై దౌర్జన్యం చేసి పరారు కాగా మిగిలిన వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 5 బస్తాల గుట్కాలు, రూ.47వేల నగదు, బజాజ్ పల్సర్ బైక్, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

ఫ్లెమింగో టీ షర్ట్సు

నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి), జనవరి 6 : జిల్లాలో ఆదివారం ప్రారంభమవుతున్న పక్షుల పండుగ కళాకారులు, చిత్రకారులలో నూతన ఉత్సాహాన్ని నింపింది. నగరానికి చెందిన చిత్రకారుడు తిరుమలశెట్టి చంద్ర టీ షర్టులు రూపొందించారు. పక్షుల పండుగకు స్వాగతం, పక్షులను రక్షించండని ఆంగ్లంలో ఆ షర్టులపై ముద్రించారు.

కోనలో నృసింహుడి నిజరూప దర్శనం

పెంచలకోన (రాపూరు) జనవరి 6: పెంచలకోన క్షేత్రంతో పెనుశిల లక్ష్మీనృసింహుడుకి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి నిజ రూపదర్శనం కల్పించారు. తెల్లవారుజామున తిరుప్పావై పఠించారు. ఉదయం 11 గంటలకు శ్రీవారి కల్యాణ మండపంలో ఉభయ దేవేరులతో కల్యాణం, సాయంత్రం తిరుచ్చి ఉత్సవం, సహస్ర దీపాలంకారసేవ, ఊంజల్‌సేవ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఈ రహదారిపై నడక నరకప్రాయం



అధ్వానంగా పందిపాడు రహదారి

ఏఎస్‌పేట, జనవరి 6: ఏఎస్‌పేట నుంచి పందిపాడు గ్రామానికి వెళ్లే ప్రధానరహదారి గుంతమిట్టలతో అధ్వానంగా తయారైందని, ఆ మార్గంలో నడక సాగించడం నరకప్రాయంగా మారిందని గ్రామ టీడీపీ నాయకులు అల్లంపాటి కృష్ణారెడ్డి శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు మూడు కిలోమీటర్లు ఉండే ఈ రహదారి రాళ్లు తేలి ఉందని, వర్షం కురిస్తే మరీ అధ్వానంగా తయారవుతోందన్నారు. ఈ మార్గంలో ఆటోలు, ద్విచక్రవాహనాలు ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్నేళ్లుగా రోడ్డు నిర్మాణానికి నోచుకోకపోవడంతో గ్రామస్థులకు అవస్థలు తప్పడంలేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తారురోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

బస్సు ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

నెల్లూరు (క్రైం) జనవరి 6 : నగరంలోని కోమిట్ల సర్వీసు సిటీ బస్సు ఢీకొని ఓ యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. శెట్టిగుంటరోడ్డుకు చెందిన యేటూరు లోకేష్ నగరంలోని కృష్ణచైతన్య కళాశాలలో చదువుతున్నాడు. శుక్రవారం సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి వెళ్లేం దుకు వీఆర్‌సీ సెంటర్‌లో కోమిట్ల బస్సు ఎక్కాడు. బోసు బొమ్మ వద్దకు వచ్చేసరికి బస్సును వేగంగా మలుపుతిప్పడంతో వాహనంలోని వృద్ధురాలు కింద పడబోతుండగా లోకేష్ ఆమెను కాపాడే ప్రయత్నంలో కిందపడ్డాడు. అయినా డ్రైవర్ బస్సును ముందుకు పోనివ్వడంతో లోకేష్ కాళ్లపై నుంచి వెనుక చక్రాలు ఎక్కాయి. దీంతో తీవ్రంగా గాయపడ్డ విద్యార్థిని స్థానికులు బొల్లినేని ఆసుపత్రికి తరలించారు. దీనిపై శనివారం నార్త్ ట్రాఫిక్ ఏఎస్ఐ రమణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూరి గుడిసె దగ్ధం

నెల్లూరు (వేదాయపాళెం) జనవరి 6 : వెంగళ్‌రావు నగర్‌లోని మున్సిపల్ ఉన్నత పాఠశాల (తాతయ్యబడి) వెనుక ఉన్న పూరి గుడిసె శనివారం దగ్ధమైంది. ఆ గుడిసె పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మంటలు వెలువడి గుడిసెకు అంటుకున్నాయి. ఇది గమనించిన విద్యార్థులు హెచ్‌ఎంకు సమాచారం ఇచ్చారు. హెచ్‌ఎం, విద్యార్థులు, స్థానికులు కలసి మంటలు అదుపుచేశారు. ఈ ప్రమాదంలో గుడిసెలోని వస్తువులు బూడిదయ్యాయి.

న్యాయం కోసం దళారులను ఆశ్రయించ వద్దు

అనంతసాగరం, జనవరి 6: ఎవరికైనా అన్యాయం జరిగితే నేరుగా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అనంతసాగరం ఎస్ఐ రఘునాధరావు పిలుపునిచ్చారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. స్థానిక పోలీసుస్టేషన్ పరిధిలో పోలీసుశాఖ ద్వారా న్యాయం పొందాలనుకునేవారు దళారులు, రాజకీయనాయకులతో పని లేకుండా నేరుగా సంప్రదించి న్యాయం పొందవచ్చన్నారు. ప్రజలందరినీ ఒకే దృష్టితో చూస్తామని, అన్యాయం చేసినవారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని తెలిపారు. మధ్యవర్తుల ప్రలోభాలకు లొంగి వారి సహకారం కోసం వెళ్లవద్దన్నారు. సంక్రాంతి పండుగ సమయంలో పేకాట, కోడిపందెలు నిర్వహిస్తే ప్రజలు తమకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఆర్థిక సహాయం

నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి), జనవరి 6 : టీవీఎస్ ట్రస్టు ద్వారా జిల్లాలోని బ్రాహ్మణ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయనున్నట్లు ఆ ట్రస్టు నిర్వాహకుడు డాక్టర్ పీఎస్ఆర్‌కే మూర్తి తెలిపారు. గతంలోలాగే ఈ ఏడాది కూడా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందచేస్తున్నందున ఆధార్ కార్డు, విద్యార్థులకు సంబంధించిన జెరాక్స్ కాపీలతో ఈ నెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు టీవీఎస్ కల్యాణ మండపంలో అందచేస్తారని, పూర్తి చేసిన తరువాత పోస్టు ద్వారా లేదా నేరుగా గానీ అందించవచ్చన్నారు.

పొంచిన ప్రమాదం



ఇది సంగం మండలంలోని జండాదిబ్బ ప్రాథమికోన్నత పాఠశాల. దీనికి ఉత్తరం వైపు ప్రహరీలేదు. ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు సుమారు 220 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలకు మూడు వైపులా ప్రహరీ ఉంది. దీని పక్కనే పెద్ద కాలువ వెలుతోంది.. ఈ కాలువలో ఎప్పుడూ రిజర్వాయర్ నీరు ప్రవహిస్తుంది. విద్యార్థులు ఆడుకునేప్పుడు ప్రహరీలేక పోవడంతో అటువైపు వెళ్లితే కాలువలో పడే ప్రమాదం ఉందని, ఇటీవలే ఈ కాలువలోపడి ముగ్గురు మృతి చెందారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. **- సంగం**

మా తల్లిని పట్టించుకోండయ్యా..!

"నా పేరు ఫ్లెమింగో... మీ భాషలో సముద్రపు రామచిలకని... బర్మ, ఖజికిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్ తదితర దేశాల నుంచి శీతాకాలపు విడిది కోసం గుంపులు గుంపులుగా ఇక్కడకు వస్తుంటాం. రెండు వేల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చే మమ్మల్ని పులికాట్ సరస్సు అమ్మలా ఆదరిస్తుంది. కడుపుకింత ఆహారం పెట్టి సేద తీరుస్తోంది. తరతరాల నుంచి మావాళ్లు ఇక్కడి వస్తూనే ఉన్నారు. నేనే కాదండోయ్... మా సోదరజాతి పెలికాన్‌లు (గూడబాతులు), ఎర్రకాళ్ల కొంగలు ఇలా ఓ వంద జాతుల వాళ్లం వస్తున్నాం. మా పూర్వీకులు అక్టోబరులో వచ్చి మార్చి వరకు ఇక్కడే గడిపేవాళ్లట. ఎండలు ముదరగానే మళ్లీ తిరుగు ప్రయాణమయ్యే వారు. ఇప్పుడేమో అంతా తలకిందులు అయ్యింది. సరస్సులోకి నీళ్లు రావడం లేదు. వచ్చే అరకొర నీరు కూడా జనవరినాటికే ఇంకిపోతున్నాయి. వేలాది మైళ్లు మా రెక్కలు విసిరి విసిరి.. ఎగిరీ.. ఎగిరీ ఇక్కడకు వచ్చినా రెండు, మూడు నెలలకే తిరిగెళ్లి పోవాల్సి వస్తోంది... ప్చ్...


మీరంతా చాలా మంచోళ్లు... మమల్ని ప్రేమగా చూస్తా ఉండారు... నా పేరుతో పండగ కూడా చేస్తున్నారు.. తండోపతండాలుగా మా పులికాట్‌కి, నేలపట్టుకు వచ్చి మమ్మల్ని పలకరిస్తా ఉండారు. పెద్ద పెద్ద మంత్రులు... సినిమా హీరోలు, హీరోయిన్‌లు, అధికారులు వచ్చి మమ్మల్ని చూసి సంబరపడుతుంటారు. మాకేంతో గర్వంగా ఉంటుంది. కానీ మా రాకకి కారణమైన ఈ పులికాట్ సరస్సును ఒక్కరూ పట్టించుకోరే! మా అమ్మలాంటి సరస్సు ఏడాదికేడాదికి పూడిపోతా ఉంటే గమనించరే... మా ఈ పుట్టిల్లును పట్టించుకోండయ్యా.. మా పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ పండగలు చేస్తే ఏం ప్రయోజనం సార్లూ... మీకు పుణ్యముంటది.. ఈ పులికాట్ సరస్సును కాపాడండి. ఇదేలేకపోతే మేమురాము కదా... మేమే రాకపోతే మీరు పండగల్ని చేయలేరు కదా!

మంత్రులూ.. మీకు మొక్కుతున్నాం..

ఈ రోజు (ఆదివారం) మా పండగని ప్రారంభిస్తా ఉండారు.. సంతోషమే... రండి... మమ్మల్ని చూడండి.. మా బాధల్ని పట్టించుకోండి... ముఖ్యంగా ముఖ్య అతిథులుగా వస్తున్న మంత్రులు గత పండగల్లోలా పులికాట్ సరస్సుకు పూర్వ వైభవం తెస్తామని ఉత్తుత్తి హామీలు ఇచ్చి వెళ్లిపోకండోయ్... ఈ పండగ పులికాట్ పరిరక్షణకు పునాది అవ్వాలని మా ఆశ.... ప్లీజ్ మా విన్నపాన్ని పట్టించుకోండి.

ఇట్లు
ఫ్లెమింగో

- సూళ్లూరుపేట



పక్షుల పండుగలో నేడు..

సాయంత్రం 4 గంటలకు స్థానిక కళాకారుల ప్రదర్శన,
6.15 నుంచి 6.30 వరకు సినీనటి హన్సికచే ప్రారంభ కార్యక్రమం,
6.30 నుంచి 6.35 వరకు యాంకర్ హరితేజచే ఇవెంట్ పరిచయం
6.30 నుంచి మ్యూజిక్ డైరెక్టర్ కోటి బృందంచే పాటకచేరి
7.10 నుంచి 8.20 వరకు క్యామిడీ ప్రదర్శన
8.25 నుంచి సినీనటి నృత్య ప్రదర్శన
8.40 నుంచి క్యామిడీ ప్రదర్శన
9.10కి సినీనటి నృత్య ప్రదర్శన
9.25 గంటలకు మ్యూజిక్ డైరెక్టర్ కోటి బృందంచే పాటకచేరి

- సూళ్లూరుపేట



సర్వం సిద్ధం..!

» నేటి నుంచే పక్షుల పండుగ » నలుగురు మంత్రులు రాక

» ముస్తాబైన సూళ్లూరుపేట



సూళ్లూరుపేట ముఖద్వారంలో విద్యుత్ దీపాలంకరణ

సూళ్లూరుపేట, జనవరి 6 : సూళ్లూరుపేటకు శనివారమే పండుగ కళ వచ్చేసింది.. ఆదివారం నుండి మూడు రోజులపాటు జరిగే ఈ పక్షుల పండుగకోసం పట్టణాన్ని విద్యుత్ దీపాలంకరణలతో అలంకరింపచేశారు. పట్టణ ముఖద్వారమైన హోలిక్రాస్ సెంటర్‌లో షార్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన రంగురంగుల విద్యుత్ దీపాలు సందర్శకులకు సాదరంగా స్వాగతం పలుకుతున్నాయి. అలాగే అక్కడి నుండి జూనియర్ కళాశాల వరకు జీఎన్‌టీరోడ్డు పొడవునా విద్యుత్ దీపతోరణాలు ఏర్పాటు చేసి పేటకు పండుగ శోభను కలిగించారు.

● జూనియర్ కళాశాల సిద్ధం

ఈ పండుగ కోసం జూనియర్ కళాశాల ఆవరణాన్ని సిద్ధం చేశారు. ప్రభుత్వ శాఖల ప్రదర్శనలకు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. వెలుతురు విరజిమ్మే లా లైట్లు, భారీ వేదికతోపాటు సందర్శకులకు ఆహారం అందించేందుకు ఓ 23 స్టాళ్ల ఏర్పాటు చేశారు. మరోవైపు సందర్శకుల కోసం రంగులరాట్నాలు, జెయింట్‌వీల్‌లు సిద్ధం చేశారు.

● నలుగురు మంత్రుల రాక

ఆదివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర మంత్రులు అఖిలప్రియ, అమర్‌నాథ్‌రెడ్డి, పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పండుగను ప్రారంభించనున్నట్లు ఆర్డీవో శీనానాయక్ మీడియాకు వెల్లడించారు.

● నాలుగు ప్రాంతాలలో...

సూళ్లూరుపేట జూనియర్ కళాశాల కేంద్రంగా ఈ పక్షుల పండుగను నిర్వహింపచేస్తున్నారు. దొరవారిసత్రం మండలం నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం, తడ మండలం భీములవారిపాళెం పడవలరేవు, షార్‌రోడ్డులోని అటకానితిప్ప వద్ద ఉన్న పులికాట్ పర్యావరణ విజ్ఞానకేంద్రాలలో పక్షుల పండుగను నిర్వహింపచేస్తున్నారు. సందర్శకులను తరలించేందుకు సూళ్లూరుపేట నుంచి ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు.

● సాంస్కృతిక కార్యక్రమాలు

సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ఆవరణలో పండుగ జరిగే మూడు రోజులపాటు సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు సినీ బుల్లితెర నటులు, యాంకర్లతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విబ్రి మీడియా ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది.

● 250 మంది పోలీసులతో బందోబస్తు

పక్షుల పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌శాఖ చర్యలు తీసుకుంటోంది. గూడూరు డీఎస్పీ రాంబాబు ఆధ్వర్యంలో నలుగురు సీఐలు, 15 మంది ఎస్‌ఐలు, 30 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 200 మంది కానిస్టేబుళ్లను బందోబస్తుకు నియమించారు. పట్టణంలోని జూ నియర్ కళాశాల ఆవరణలోనూ సీసీ కెమెరాలతో నిఘా పెట్టి జేబుదొంగతనాలు, మహిళల మెడల్లో ఆభరణాల చోరీలతోపాటు ఆకతాయిల అల్లరిని నివారించేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు సీఐ కిషోర్‌బాబు తెలిపారు.

విజయవంతం చేయండి : ఆర్డీవో

తడ, జనవరి 6 : పక్షుల పండుగను విజయవంత చేయాలని నాయుడుపేట ఆర్డీవో శీనానా యక్ తెలిపారు. శనివారం భీముల వారిపాళెంకు వచ్చిన ఆయన అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మత్స్యకారనాయకులతో మాట్లాడారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ మూడు రోజులపాటు పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా చేసేందుకు గట్టి చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, విబ్రీ మీడియా ఎండీ విష్ణు, పంచాయతీరాజ్ డీఈ రమణయ్య, ఏఈ ఖాజాహుస్సేన్, తహసీల్దార్ ఏడుకొండలు, ఆర్ఐ వెంకట్, ఎంపీటీసీ మనోహర్, మత్స్యకార నేతలు తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకార నాయకులతో మాట్లాడుతున్న జిల్లా పర్యాటకశాఖ అధికారి నాయుడుపేట ఆర్డీవో



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ఆటల పోటీలు ప్రారంభం

సూళ్లూరుపేట, జనవరి 6: పక్షుల పండుగ సందర్భంగా జిల్లా క్రీడాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో శనివారం జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పెద్ద ఎత్తున క్రీడాభిమానులు తరలివచ్చి పోటీలను తిలకించడంతో శనివారం నుంచే పండుగ కోలాహలం ప్రారంభమైనట్లయింది.

ఎవరికివారే..

ఈ క్రీడల పోటీల ప్రారంభోత్సవంలో అధికారులు, అనధికారులు కానీ పాల్గొనకపోవడం విశేషం. ఎవరినీ ఆహ్వానించకుండానే జిల్లా క్రీడాభివృద్ధిశాఖ అధికారులు పోటీలు ప్రారంభించారు. చివరికి మీడియాకు కూడా ఎన్ని జట్లు పాల్గొంటున్నాయన్న వివరాలు కూడా అందించే నాథుడే లేకపోయారు. ఇక్కడ కార్యక్రమాలు ఎవరికి వారేలా నిర్వహిస్తున్నారని, ఒక పద్ధతి లేకుండా ఉందని సాక్షాత్తు ఓ రెవెన్యూ అధికారి పెదవి విరచడం గమనార్హం.



ఆటల పోటీలు తిలకిస్తున్న అభిమానులు

నేలపట్టు ముస్తాబు



ప్రభుత్వ ప్రధాన పథకాల పేర్లతో ఏర్పాటు చేసిన ఫ్లెమింగో ఫెస్టివల్ పైలాన్

దొరవారిసత్రం, జనవరి 6 : పక్షుల పండుగలో ప్రత్యేకత కలిగిన విదేశీ విహంగాల విడిది కేంద్రం అయిన నేలపట్టు పక్షుల రక్షితకేంద్రంలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను జరిపేందు కు అధికారులు సిద్ధమయ్యారు. నేలపట్టులో పండుగ ఏర్పాట్లు చేపట్టారు. ఈసీ కేంద్రంలో విచ్చేసే సందర్శకులను ఆకట్టుకొనేలా మరింత ఆకర్షణగా సిద్ధం చేశారు. కొన్ని పనులు ఆగిపోయినప్పటికి హడావుడిగా సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ శాండ్ ఆర్ట్‌ను ఏర్పాటు చేశారు. ఇది సందర్శకులను ఆకట్టుకోనున్నది. నేలపట్టులో స్టాల్స్, సమావేశాల స్టేజి వంటివి నేలపట్టు పక్షుల కేంద్రంకు రాకమునుపు ప్రధాన గేటు పక్కన నూతనంగా నిర్మించిన టూరిజం చిల్డ్రన్ పార్కు ఆవరణంలో సిద్ధం చేశారు. అక్కడే స్టాల్స్‌ను ఏర్పాటు చేసేలా షామియానాలు ఏర్పాటు చేశారు. పండుగకు నేలపట్టుకు సందర్శకులు వేలసంఖ్యలో విచ్చేసి పక్షులను వీక్షించే అవకాశం ఉండటంతో పక్షుల కేంద్రంలో పలు చోట్ల రోడ్లు పొడవునా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. దూరంలో ఉన్న పక్షులను చూసేందుకు వీలుగా బైనాక్యూలర్స్ ఏర్పాటు చేశారు. స్థానిక రేంజర్ రామకొండారెడ్డి ఈ పనులను పర్యవేక్షించారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



క్రీడాకారుల పరిచయం

అట్టహాసంగా మూడు జిల్లాల క్రికెట్ పోటీలు ప్రారంభం

ఉదయగిరి, జనవరి 6 : క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మూడు జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దిలావర్ డ్రీం డెవిల్స్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే ఈ పోటీల్లో యువత పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటడం ప్రత్యేకత సంతరించుకొంటుందన్నారు. నెల్లూరు, కడప, ప్రకాశం జిల్లాలకు చెందిన 28 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని వివరించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొంటే విజయానికి దోహదపడుతుందన్నారు. క్రీడాకారులు సోదరభావంతో మెలగాలన్నారు. అంతకుముందు రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. కోఆప్షన్ సభ్యుడు షేక్ షంషీర్ బ్యాటింగ్ చేశారు. అనంతరం క్రీడాకారుల పరిచయం జరిగింది.

తొలిరోజు పోటీ పడిన జట్లు

క్రికెట్ పోటీల ప్రారంభోత్సవం రోజు ఉదయగిరి బ్రూస్‌లీ, సండేస్టార్ జట్లు తలపడగా పది ఓవర్లలో బ్రూసలీ జట్టు గెలుపొందింది. అలాగే సీతారామపురం డీఎడ్ కళాశాల జట్టు, ఉదయగిరి వెంకురెడ్డి జూనియర్ కళాశాల జట్లు తలపడగా వెంకురెడ్డి జట్టు గెలుపొందింది. ఉదయగిరి మెరిట్స్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు, ఉదయగిరి డిగ్రీ కళాశాల జట్లు పోటీ పడ్డాయి. ఈ పోటీలో మెరిట్స్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో షేక్ ఎస్థానీబాషా, జబ్బార్, హమీద్, లారఫీ, కొండలరావు, దావూద్, షఫీ, ఖుతుబ్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేసి క్రీడలు ప్రారంభిస్తున్న షంషీర్, క్రీడాకారుల పరిచయం



నెల్లూరు: ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



నెల్లూరు మండలం కోడూరుపాడులో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ప్రరంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

బకింగ్ హాంను పునరుద్ధరిస్తాం..

» వచ్చే ఏడాది మార్చికి దగదర్తిలో విమానాశ్రయం » కృష్ణపట్నం పోర్టుతో ఇప్పటికే అభివృద్ధి పరుగులు

» రూరల్‌కు 2వేల పక్కా ఇళ్లు » నెల్లూరుకు రింగ్ రోడ్డు » పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు » సీఎం చంద్రబాబు

నెల్లూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సింహపురి సీమ రూపురేఖలు మార్చేలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. నెల్లూరు మండలం కోడూరుపాడులో శనివారం జన్మభూమి - మా ఊరు గ్రామ సభకు సీఎం ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరావతి తరహాలో నెల్లూరు చుట్టూ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామని, దగదర్తిలో ఎయిర్ పోర్టు నిర్మాణం 2019 మార్చి నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తీర ప్రాంతంలో వెలసిన కృష్ణపట్నం పోర్టు నెల్లూరు దశను మార్చిందని ప్రశంసిస్తూ కృష్ణపట్నం పోర్టులోని సెజ్ ద్వారా పలు పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. జల రవాణా మార్గాన్ని తీసుకువచ్చేందుకు తీర ప్రాంతంలో ఉన్న బకింగ్ హాం కెనాల్‌ను తిరిగి పునరుద్ధరిస్తామని, ఇన్‌ల్యాండ్ వాటర్ సిస్టమ్ ద్వారా పాండిచ్చేరి వరకు జల రవాణా సాగుతుందన్నారు. చెన్నై - విశాఖ కారిడార్ ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటవుతాయని, ఇవన్నీ నెల్లూరు జిల్లా అభివృద్ధికి దోహద పడుతాయన్నారు. విశాఖ - చెన్నై కారిడార్ల ద్వారా నాలుగు నోడ్ ప్రాంతాలుగా గుర్తించామని, ఇవన్నీ అమలులోకి వస్తే సర్వీసు సెక్టార్‌కు ప్రాధాన్యం పెరుగుతుందని, ఇప్పుడిప్పుడే ఆ ఫలితాలు కనిపిస్తున్నా యని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయంలో పెద్ద ఎత్తున మార్పులు తీసుకు వస్తూ డ్రోన్‌ల ద్వారా వ్యవసాయం సాగిస్తామని చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి అదనంగా 2వేల ఇళ్లు మంజూరు చేస్తున్నా మని, రింగ్‌రోడ్డు, కోడూరుపాడుకు బైపాస్ రోడ్డులో కలపడంతో 15 గ్రామాలకు రవాణా సౌకర్యం కలుగుతుందన్నారు.



● **ఐదున్నర గంటల పాటు పర్యటన**

సీఎం నెల్లూరులో ఐదున్నర గంటల పాటు పర్యటించారు. శనివారం మధ్యాహ్నం 12.45 నిమిషాలకు విక్రమ సింహపురి యూనివర్సిటీకి చేరుకుని అక్కడ భవనాల ప్రారంభోత్సవం చేశారు. 2 గంటలకు అక్కడ నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి కోడూరుపాడులోని హెలిప్యాడ్‌కు 2.15నిమిషాలకు ల్యాండ్ అయ్యారు. 2.25 నిమిషాలకు సభా స్థలిలోని స్టాల్స్‌ను సందర్శించి మహిళలకు సీమంతాలు చేసి 2.40 నిమిషాలకు సభా వేదికకు విచ్చేశారు. మొదట నాయకులు సీఎంను ఘనంగా సన్మానించారు. 2.50 నిమిషాలకు సీఎం ప్రసంగం మొదలు పెట్టి 4 గంటల వరకు కొనసాగించారు. మొదట కలెక్టర్ రెండు నిమిషాలు ప్రసంగించి ఆ తరువాత సీఎం మాట్లాడాలని ఆహ్వానించారు. తిరిగి 4 గంటలకు విద్యార్థులతో ముఖాముఖి, మహిళా సంఘాలతో మాటామంతి సాగాయి. ఐదు గంటలకు సభా వేదిక నుంచి హెలిప్యాడ్‌కు చేరుకున్న సీఎం 5.15 నిమిషాలకు హెలికాప్టర్ ద్వారా రేణిగుంటకు వెళ్లారు. సీఎం రాక సందర్భంగా కోడూరుపాడు, విక్రమ సింహపురి యూనివర్సిటీ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండు కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి.





ఆట మొదలైంది..



వీఎస్‌యూలో జ్యోతి ప్రజ్వలన చేస్తూ..



సంక్రాంతి ఉట్టి పడేలా..



ముఖ్యమంత్రికి జ్ఞాపిక అందజేస్తున్న వీఎస్‌యూ అధ్యాపకులు



యోగా విన్యాసాలు తిలకిస్తూ..



డీకేడబ్ల్యూ కళాశాల విద్యార్థినుల ఆనందం



నీ రాత.. భవిష్యతకు పునాది
చిన్నారితో అక్షరాలు దిద్దిస్తూ..







ఆపన్న హస్తం అందిస్తూ..

అంగన్‌వాడీల ఆనందం





మహిళలు సెల్ఫీ తీసుకుంటూ..



సీఎం సర్.. బై..బై

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితోపాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పుధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
   a) Who is the speaker of these lines ?
   Ans: Mr. Henry slater
   b) Whom does 'they' denote?
   Ans: Elizabeth and Ben Jordan
   c) Why did the speaker doubt about their arrival ?
   Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier
2) They'll Stretch, won't they?
   a) Who is the speaker ?
   Ans: Mrs.Slater
   b) Who are these words addressed ?
   Ans: Mr. Slater
   c) What does 'they' denote ?
   Ans: Abel's slippers
3) What are they coming for? They have not been here for ages.
   a) What does 'for ages' mean?
   Ans: for so long
   b) 'They refer to ? '
   Ans: Mr and Mrs Jordan
4) Are you planning to pinch it ?
   a) Who is the speaker ?
   Ans: Victoria
   b)It refers to ________?
   Ans: Abel's bureau
5) I told him to put them on to stretch them; they were that new and hard
   a) Which phrase gives the meaning to wear ?
   Ans: put on
   b) Who is the speaker ?
   Ans: Amelia Slater
   c) Who had to put them on?
   Ans: Mr. Slater
6) Oh, grandpa, I'm so glad your are not dead!
   a) Who said this ?
   Ans: Victoria
   b) Why was the speaker happy?
   Ans: Because her grandpa was not dead
   c) Why was it assumed that grandpa was dead?
   Ans: Because grandpa was not moving
7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
   a) Who shared the things between them?
   Ans: Amelia ad Elizabeth
   b) Why did they share things?
   Ans: Because they thought that their father died
   c) Whose mother died ?
   Ans: The mother of Amelia and Elizabeth
8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
   a) Who is the speaker ?
   Ans: The potter
   b) Whom did he want to catch ?
   Ans: The donkey
   c) What did he want to do with him?
   Ans: He wanted to tie him up under the tree all night
9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
   a) Who is tall ?
   Ans: The horse
   b) Why did the potter sigh ?
   Ans: Because he found that the horse was tall and he couldn't climb it.
10) "Look how humble he is !" they said to each other
   a) Who does 'they' refer to ?
   Ans: People
   b) Who is humble ?
   Ans: The Potter
   c) Why did they think that he is humble?
   Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of
    Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
   I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
   He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
   She hasn't come her for ages
4) Set foot : Enter
   He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
   She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
   They get their eye on money
7) Give away : Give without expecting anything in return
   He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
   He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
   Her might is nothing short of a lion's
10) For certain : Surely
    For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.

ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.

అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.

ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్‌ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్

కాల వ్యవధి: మూడు సంవత్సరాలు

ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.

విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.

అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.

చివరి తేదీ: 2018 జనవరి 25

చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.

ఇమెయిల్: fellowship.ncri@gmail.com

వెబ్‌సైట్: http://www.ncri.in/

సర్వేపల్లి



మానవత్వాన్ని చాటిన ఎస్‌ఐ

పొదలకూరు, జనవరి 6 : రెండు రోజులుగా పొదలకూరు పంచాయతీ బస్టాండులో పడి ఉన్న ఓ హిజ్రాను వైద్యశాలకు తరలించి ఎస్‌ఐ జగత్‌సింగ్ మానవత్వాన్ని చాటుకున్నాడు. అనారోగ్యంతో బాధపడుతూ మూలుగుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎస్‌ఐ జగత్‌సింగ్ వైద్య చికిత్స కోసం 108వాహనం ద్వారా నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సంక్షిప్తం

స్వర్ణభారత్‌లో దుప్పట్లు పంపిణీ చేసిన ఉషమ్మ



వృద్ధాశ్రమంలో ఉపరాష్ట్రపతి సతీమణి ఉషమ్మ

వెంకటాచలం,జనవరి 6 : భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సతీమణి ఉషమ్మ శనివారం స్వర్ణభారత్ ట్రస్టులోని వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు, బ్రిడ్జి పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు, మిఠాయిలను పంచిపెట్టారు. సంక్రాంతి సందర్భంగా వీటిని ఆమె పంచినట్లు ట్రస్టు డైరెక్టర్ కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సైన్స్‌ఫేర్‌కు సుధాకర్ ఎంపిక

పొదలకూరు, జనవరి 6 : నెల్లూరు నగరంలో ఈ నెల 3,4,5వ తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి జవహర్‌లాల్ నెహ్రూ సైన్స్‌ఫేర్‌లో పొదలకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఏ.వీ సుధాకర్ సైన్స్‌ఫేర్ పోటీలకు ఎంపికయ్యారు. ప్రయోగశాలలు లేనిచోట తక్కువ ఖర్చుతో, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ రూపొందించిన మినీ రసాయనశాస్త్ర ప్రయోగశాల కిట్ పలువురి మన్ననలు పొంది జాతీయస్థాయి ఎంపికైంది. నెల్లూరు జిల్లా నుంచి జాతీయ స్థాయికి నాలుగు ప్రాజెక్టులు ఎంపికవగా అందులో ఏ.వీ సుధాకర్ ఎగ్జిబిట్‌ను ఉపాధ్యాయ ప్రదర్శనలో ఎంపికచేశారు. జాతీయ స్థాయికి సైన్స్‌ఫేర్‌కు ఎంపికైన ఏ.వీ. సుధాకర్‌కు రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖామంత్రి పొంగూరు నారాయణ మెమొంటో అందించి అభినందించారు. అనంతరం డీఈవో కే శ్యామ్యూల్, ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్స్ ఎంఎస్ఎస్ లక్ష్మీవాట్స్, హెచ్ఎం వనజాక్షిల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. సుధాకర్‌ను రాజీవ్ విద్యామిషన్ అకడమిక్ మానిటరింగ్ అధికారి సయ్యద్ అబ్దుల్ హమీద్, ఎంఈవో బాలకృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయిని జాయిస్‌జూలియా, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



మంత్రి నారాయణ నుంచి జ్ఞాపికను అందుకుంటున్న సుధాకర్

వీఎస్‌యూలో పండుగ సందడి



ముఖ్యమంత్రి రాకకోసం ఎదురు చూస్తున్న మంత్రులు, టీడీపీ నేతలు

వెంకటాచలం,జనవరి 6 : వీఎస్‌యూ భవనాలను ప్రారంభించడానికి ముఖ్యమంత్రి రావడంతో శనివారం వీఎస్‌యూ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో అన్ని శాఖల అధికారులు ఆగమేఘాల మీద ఏర్పాట్లు పూర్తి చేశారు. పర్యటన ఖరారయిన నాటి నుంచి కార్యక్రమం ముగిసే వరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అన్నీ తానై ఏర్పాట్లను పూర్తి చేయించారు. ఆయనకు తనయుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా చేదోడు,వాదోడుగా నిలిచారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగేందుకు ఆవరణలోనే హెలిపాడ్‌ను ఏర్పాటు చేయించారు. వీఎస్‌యూ పరిపాలనా భవనం పక్కనే వేదికను ఏర్పాటు చేసి 10 వేల మంది కూర్చోవడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. అదే విధంగా వచ్చిన వారికి ఆహారం అందించే ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి ప్రయాణించిన హెలికాప్టర్ 12.40 నిమిషాలకు వీఎస్‌యూ ప్రాంగణంలో దిగింది. ఆయనకు మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పీ నారాయణ, ఎమ్మెల్సీలు బీద మస్తాన్‌రావు, నారాయణరెడ్డి, కలెక్టర్ ముత్యాలరాజు తదితరులు ఆయనకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి వచ్చిన ముఖ్యమంత్రి వీఎస్‌యూ పరిపాలనా భవనం ముందు నిర్మించిన పైలాన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు తరలివచ్చారు. విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించి అదే హెలికాప్టర్‌లో కోడూరుపాడు గ్రామానికి వెళ్లారు. టీడీపీ మండల అధ్యక్షుడు కంకాల నాగేంద్ర ప్రసాద్ సభా స్థలం వద్ద భారీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే ఒక ఫ్లెక్సీ గాలికి పడిపోవడంతో ఓ వృద్ధుడికి త్రుటిలో ప్రమాదం తప్పింది. సీఎంకు స్వాగతం పలికేందుకు విచ్చేసిన వారిలో మాజీ ఎమ్మెల్యేలు పరసారత్నం, బల్లి దుర్గా ప్రసాద్, నెల్లూరు మేయర్ అబ్దుల్ అజీజ్, ఎన్‌డీసీసీబీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు, బీజేపీ నేత నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, సర్వేపల్లి రిజర్వాయరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఈదూరు రామ్మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

నేడు పొదలకూరులో 5కే రన్

పొదలకూరు, జనవరి 6 : జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఆరు గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి 5కే రన్ జరుగుతుందని ఎంపీడీవో కే నాగేంద్రబాబు శనివారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి మనుబోలు రహదారిలో జరిగే ఈ 5కే రన్‌లో ఆసక్తి గల ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చన్నారు. అలాగే మండలంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్న నాలుగు బృందాలు కూడా ఈ 5కే రన్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. విజేతలకు జన్మభూమి ముగింపు కార్యక్రమంలో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

మనుబోలులో..

మనుబోలు, జనవరి 6: స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి ఆదివారం నిర్వహించే 5కే రన్ కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొనాలని ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 5 కే రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి మొదలై ఉన్నత పాఠశాల వరకు, పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వివరించారు.

సీఎం వస్తే అంగన్‌వాడీలు మూసేస్తారా...

» కొండూరు సత్రంలో యువకుల ఆందోళన



కొండూరుసత్రం అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న గ్రామ యువకులు

మనుబోలు, జనవరి 6: జిల్లాకు సీఎం వస్తే అంగన్‌వాడీ కేంద్రాలు ఎందుకు మూసేశారంటూ కొండూరుసత్రం వద్ద శనివారం అంగన్ వాడీ కేంద్రాల వద్ద యువకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆవుల తులసీరామ్ యాదవ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ప్రభుత్వ ఉద్యోగులా, టీడీపీ కార్యకర్తలా అని ప్రశ్నించారు. సీఎం వస్తే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కేంద్రాలు మూసేసి ఎలా సభకు వెళతారన్నారు. కేంద్రాలు లేక పోవడంతో రోజూ బాలింతలకు, గర్భిణీలకు, పిల్లలకు అందించే పౌష్టికాహారం అందలేదన్నారు. దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ, సాయి, రాము తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విశ్వవిద్యాలయంగా వీఎస్‌యూ



సభలో మాట్లాడుతున్న వీసీ వీరయ్య

వెంకటాచలం, జనవరి 6: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయాన్ని దేశంలోనే ఉత్తమ విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకోనున్నదని ఉపకులపతి వీరయ్య పేర్కొన్నారు. వీఎస్‌యూ భవనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. వీఎస్‌యూని దేశంలోనే ఉత్తమ వర్సిటీగా తీర్చిదిద్దడానికి అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయిస్తే అవసరమైన అన్ని హంగులు ఏర్పాటు చేస్తామన్నారు. వీఎస్‌యూ పరిధిలో ప్రస్తుతం 137 పీజీ కళాశాలలున్నాయని, వాటిలో 34 వేల మంది డిగ్రీ, 8 వేల మంది పీజీ చేస్తున్నారని ఆయన చెప్పారు. వీఎస్‌యూలో 44 మంది శాశ్వత అధ్యాపకులున్నారన్నారు. మరో 77 అధ్యాపక పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు చేపట్టినట్లు వీసీ తెలిపారు.

క్రీడలపై ప్రభుత్వం నిర్లక్ష్యం : ఎమ్మెల్యే కాకాణి

వెంకటాచలం,జనవరి 6: క్రీడల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. వెంకటాచలంలో జడ్పీటీసీ మండల వెంకటశేషయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జడ్పీటీసీ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. క్రీడలకు నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపుతున్నదన్నారు. అందువల్లనే రాష్ట్రం క్రీడల విషయంలో వెనకబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మండల వెంకటశేషయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు హుస్సేన్, నేతలు కనుపూరు కోదండ రామిరెడ్డి, కట్టంరెడ్డి విజయమోహన్ రెడ్డి పాల్గొన్నారు.



క్రీడల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకాణి, తదితరులు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



కొలనుకుదురులో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్న ఎంపీటీసీ వెంకటరమణయ్య

పొదలకూరు, జనవరి 6: పల్లె ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఎంపీడీవో నాగేంద్రబాబు పేర్కొన్నారు. మొగళ్లూరులో శనివారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనశాఖాధికారి ప్రేమలత, మాజీ ఎంపీటీసీ సభ్యులు కోడూరు పెంచలభాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మనుబోలు: మండలంలోని బద్దెవోలు, కొలనుకుదురు గ్రామాల్లో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభలను మండలస్థాయి అధికారులు నిర్వహించారు. కొలనుకుదురు గ్రామంలో తహసీల్దార్ లీలారాణి పర్యవేక్షణలో నిర్వహించిన జన్మభూమిలో రైతులకు పాసుపుస్తకాలను ఎంపీటీసీ వెంకటరమణయ్య చేతులమీదుగా పంపిణీ చేశారు. అలాగే బద్దెవోలులో ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన జన్మభూమిలో అర్హులకు ఇంటి నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు తిన్నెలపూడి వజ్రమ్మ, ఎంపీటీసీ శానంపూడి స్వరూప, టీడీపీ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, శానంపూడి సురేంద్రరెడ్డి, కార్యదర్శులు అనిత, రేష్మాసోనీ, వీఆర్వో చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : మండలంలోని మాచర్లవారిపాళెం గ్రామంలో శనివారం ఎంపీడీవో హేమలత ఆధ్వర్యంలోజన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. అలాగే చిన్నచెరుకూరు గ్రామంలో జరిగిన జన్మభూమి జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఈవోపీఆర్‌డీ వసుంధరదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు నాయుడు గిరిజమ్మ, మాచర్లవారిపాళెం, చిన్నచెరుకూరు గ్రామాల సర్పంచ్‌లు నాయుడు వినీలారెడ్డి, నన్నపురెడ్డి సురేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 13
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
● ఆదివారం 7 జనవరి 2018
www.andhrajyothy.com



ఆర్టీసీ కార్మికుల గేట్ మీటింగ్

రాపూరు, జనవరి 6: రాపూరు ఆర్టీసీ గ్యారేజీ వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్మికులు శనివారం ప్రభుత్వం వైఖరికి నిరసనగా గేట్ మీటింగ్ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టనున్న ఎంవీయాక్ట్-2015 బిల్లును ఉపసంహరించు కోవాలని నాయకుడు కేవీఎస్‌వాసులు డిమాండ్ చేశారు.

ప్రజా సంక్షేమానికి 111 పథకాలు

» వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి: సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల



బాలాయపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటేశ్వరరావు



రాపూరు: సీమంతాలు చేస్తున్న సర్పంచు, ఏఎంసీ మాజీ ఛైర్మన్

వెంకటగిరి, జనవరి 6: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 111 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని 14, 15 వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి మాఊరు వార్డు సభల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొంతు శారద, వార్డు కౌన్సిలర్ దొనెల మల్లీశ్వరితో కలిసి ఆయన మాట్లాడారు. వెంకటగిరి పట్టణ అభివృద్ధికి టీవీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందించ దగ్గవని సంస్థ నిర్వాహకులను అభినందించారు. ప్రత్యేకా ధికారి శ్రీమన్నారాయణ , మున్సిపల్ కమిషనర్ నరేంద్రకుమార్, వైస్‌ఛైర్మన్ బీరం రాజేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు మంకు ఆనంద్, నాయకులు దొంతు బాలకృష్ణ, కేవీకే ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. 13వ వార్డులో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్ కాసా పరమేశ్వరి చంద్రన్న బీమా పత్రాలు, రేషన్‌కార్డులకు పంపిణీ చేశారు.

సైదాపురం, జనవరి 6: చీకవోలు, గులించెర్ల, తిప్పిరెడ్డిపల్లి, జోగిపల్లి గ్రామాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్లు, రుణమాఫీ పత్రాలు అందజేశారు. చీకవోలు లో ఆర్డీవో అరుణబాబు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. విద్యార్థులకు క్రీడలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. ఎంపీడీవో స్వరూపారాణి, తహసీల్దార్ మునిలక్ష్మి, మండల టీడీపీ అధ్యక్షుడు గుంటమడుగు కృష్ణంరాజు, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు కొండూరు సుబ్రమణ్యం రాజు, పెంచలకోన ట్రస్టు బోర్డు సభ్యుడు వర్ధబండి హరనాథ్‌రెడ్డి, న్యూభూమి కమిటీ నాయకుడు నల్లమారు వెంకటేశ్వర్లురెడ్డి, సర్పంచులు కృష్ణం రాజు, సజ్జారు రమణయ్య, నీరజ, మండల టీడీపీ నాయకుడు పోలంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డక్కిలి, జనవరి 6 : నాగవోలు, మోపూరు వెల్లంపల్లి, నడింపల్లి గ్రామాల్లో ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి,జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, మోపూరు సొసైటీ అధ్యక్షుడు బండి చంద్రారెడ్డి, గాంధీ, నాగవోలు సర్పంచు బెల్లంపల్లి అమరావతి, కృష్ణ, ఎంపీడీవో విజయలక్ష్మి, ఏవో సుజాత, తహసీల్దార్ మునీర్ బాషా తదిత రులు పాల్గొన్నారు. డక్కిలి హైస్కూలు విద్యార్థు లకు నిర్వహించిన 5 కె రన్‌ను ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి, జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆసుపత్రి సలహా కమిటీ ఛైర్మన్ చెలికం బాస్కరరెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధి ఆరికట్ల శ్రీరాములు, మాదవాయపాలెం సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంక్రాతి వెంకటసుబ్బయ్య, దేవులపల్లి సర్పంచు మాదమాల నారాయణరెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ మునీర్ బాషా, ఇంజినీర్లు రవికుమార్, నాగరాజు, అంకయ్య, పీఈటీలు జగదీష్, వరలక్ష్మి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలాయపల్లి, జనవరి 6: మండలంలోని చిలమానూరులో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పెరిమిడిలో తహసీల్దారు శ్రీనివాసరావు, భైరవరంలో డీటీ అఫ్జల్‌ఖాన్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. పెరిమిడిలో తాగునీటి సమస్య పరిష్కరించాలని మహిళలు విన్నవించారు. మండల టీడీపీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు తాగునీటి సమస్యను ఎమ్మెల్యే రామకృష్ణ దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమం లో కూను శ్రీహరి, గురువేంద్ర, దాసరి ప్రభాకర్‌నాయు డు,రాజగోపాల్ నాయుడు, నల్లబోతుల మురళి పాల్గొన్నారు.

కండలేరు లిఫ్ట్ ఇరిగేషన్ సాధిస్తాం

సంకురాత్రిపల్లి,(రాపూరు) జనవరి 6: కండలేరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సాధిస్తామని రాపూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ చెన్ను బాలకృష్ణారెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. సంకురాత్రి పల్లి గ్రామసభలో సర్పంచు చెన్ను సంపూర్ణతో కలసి ఆయన పాల్గొన్నారు. జోరేపల్లిలో టీడీపీ మండల అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దారు అనూరాద పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ చేతివాటం

డక్కిలి, జనవరి 6 : చంద్రన్న కానుకల పంపిణీలో ఓ చౌకదుకాణ డీలరు చేతివాటం ప్రదర్శించిన విషయం నడింపల్లిలో వెలుగులోకి వచ్చింది. గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో చంద్రన్న కానుకలు పంపిణీచేశారు. అందులో కందిపప్పు లేకపోవడం గుర్తించిన వినియోగదారులు అధికారులు ప్రశ్నించారు. డీలరు చేతివాటం ప్రదర్శించాడని తెలుసుకున్న అధికారులు కందిపప్పు ప్యాకెట్లు తెప్పించి పంపిణీ చేశారు. గ్రామ సభలో డీలరు కనిపించకపోవడంతో అతనిపై చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. అంత్యోదయ కార్డులకు చక్కెర కిలో ఇవ్వాల్సి వుండగా కొందరికి అర కిలో వంతున సరఫరా చేశారని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు.



సైదాపురం: ముగ్గులు పరిశీలిస్తున్న కృష్ణంరాజు



డక్కిలి: గ్రామ సభలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



డక్కిలి: 5కె రన్ ప్రారంభిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు

కోనలో నృసింహుడి నిజరూప దర్శనం

పెంచలకోన (రాపూరు) జనవరి 6: పెంచలకోన క్షేత్రంలో పెనుశిల లక్ష్మీనృసింహుడుకి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి నిజ రూపదర్శనం కల్పించారు. తెల్లవారుజామున తిరుప్పావై పఠించారు. ఉదయం 11 గంటలకు శ్రీవారి కల్యాణ మండపంలో దేవేరులతో కల్యాణం, సాయంత్రం తిరుచ్చి ఉత్సవం, సహస్ర దీపాలంకారసేవ, ఊంజలసేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



తిరుచ్చి ఉత్సవంలో నృసింహస్వామి

బలిజ సంఘ అధ్యక్షుడి మృతి

వెంకటగిరి, జనవరి 6: వెంకటగిరి బలిజ సంఘం అధ్యక్షుడు చీళ్ల శంకరదాస్ శనివారం గుండె పోటుతో మృతి చెందారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొంతు శారద, కేఆర్‌పీఆర్ ట్రస్ట్ అధినేత కలిమిలి రామ్‌ప్రసాద్ రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ పులికొల్లు, రాజేశ్వరావులు, బీజేపి నాయకులు ఎల్ కోటేశ్వరరావు శంకరదాస్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

వెంకటగిరి, జనవరి 6: పెరియవరం మాజీ సర్పంచు, టీడీపీ సీనియర్ నాయకుడు సామల కృష్ణయ్య శనివారం మృతి చెందారు . ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొంతు శారద రూ . 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు మంకు ఆనంద్, కార్యదర్శి శ్రీరామదాసు గంగాధర్, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు కామాక్షమ్మ, నాయకులు నరసింహులు తదితరులు ఉన్నారు.



మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే

సంక్షిప్తం

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న చెన్ను

రాపూరు, జనవరి 6: వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను ఆయన నివాసగృహంలో శనివారం ఏఎంసీ మాజీ ఛైర్మన్ చెన్ను బాలకృష్ణారెడ్డి కలుసుకుని శాలువా, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు జన్మభూమిలో ఎమ్మెల్యే

రాపూరు,జనవరి 6: మండలంలోని ఏపూరు, పెనుబర్తి గ్రామాల్లో ఆదివారం జరిగే జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొంటారని టీడీపీ నాయకులు నువ్వుల శివరామకృష్ణ, దందోలు వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు

ఏఎం రత్నంకు మాతృవియోగం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

డక్కిలి, జనవరి 6 : నడింపల్లి సొసైటీ ఉపాధ్యక్షుడు ఏఎం రత్నం తల్లి చెంచమ్మ (67) శనివారం తెల్లవారు జామున అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఎమ్మెల్యే రామకృష్ణ చెంచమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో వెంకటగిరి ఏఎంసీ ఛైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు కేవీకే ప్రసాద్, డక్కిలి మండల టీడీపీ అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వీడ్కోలు దినోత్సవం



ఫేర్‌వెల్ ఫంక్షన్‌లో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు

రాపూరు, జనవరి 6: రాపూరు సీఓకే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫేర్‌వెల్ ఫంక్షన్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ సుచరిత మాట్లాడుతూ వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థులు ఏకపాత్రాభినయాలు, నాటికలు, నృత్యాలు, పాటలతో హోరెత్తించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నీళ్లు ఎక్కడున్నాయ్...!

పంటలు పెడుతుంటే ఏం చేస్తున్నారు?

జిల్లా నేతలను ప్రశ్నించిన సీఎం

మీ కాళ్లు పట్టుకుంటా : పాశం

ముఖ్యమంత్రి పర్యటన సక్సెస్

నెల్లూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : పంటలు పెడుతుంటే ఏం చేస్తున్నారు?, ముందే రైతులను హెచ్చరించి పంటలు వేయకుండా చూడాల్సింది. ఇప్పుడు నీళ్లు అంటే ఎక్కడున్నాయ్? అంటూ సీఎం చంద్రబాబు జిల్లా నేతలను ప్రశ్నించారు. శనివారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనతో జిల్లా నేతలు కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చోటు చేసుకున్నాయి.

రేణిగుంట నుంచి హెలికాప్టర్‌లో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం చేరుకున్న సీఎం ఆ తరువాత కోడూరుపాడులో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి విచ్చేశారు. హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వద్దకు ప్రత్యేక బస్సులో ప్రయాణించారు. ఆయనతోపాటు మంత్రులు సోమిరెడ్డి, పొంగూరు నారాయణ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ ముత్యాలరాజు తదితరులున్నారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాశిం సునీల్‌కుమార్, కురుగొండ్ల రామకృష్ణలు కండలేరు రిజర్వాయర్ కింద 80వేల ఎకరాల వరకు సాగు చేశారని, ప్రస్తుతం నీళ్లు అందించకపోతే పంటలు ఎండిపోతాయని సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అసలు నీళ్లు లేకుండా పంటలు ఎలా పెడతారని, రైతులను చైతన్యవంతం చేసి పంటలు పెట్టనీయకుండా చూడాలని, ఇప్పుడు నీళ్లంటే ఎక్కడున్నాయంటూ సీఎం నేతలను ప్రశ్నించారు. నవంబరులో కురిసిన వర్షాలతో రైతులు కండలేరు రిజర్వాయర్ కింద చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో వరి సాగు చేశారని, డిసెంబరులో వర్షాలు కురిసి ఉంటే నీటి సమస్య ఉండేది కాదని, ఈశాన్య రుతుపవనాలు నిరాశపరచడంతో ప్రస్తుతం నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఇప్పుడు నీళ్లు ఇవ్వకపోతే రైతుల నుంచి ఇబ్బందులు వస్తాయని నేతలంతా ముక్తకంఠంతో సీఎంకు మొరపెట్టుకున్నారు. నీళ్లు ఎక్కడున్నాయంటూ మళ్లీ సీఎం అనడంతో అక్కడే ఉన్న గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ స్పందిస్తూ వర్షం వస్తుందని రైతులు పంటలు పెట్టారు.. ఇప్పుడు నీళ్లు ఇవ్వకపోతే అన్యాయం అయిపోతారు... మీ కాళ్లు పట్టుకుంటా... నీళ్లు ఇవ్వండి సార్ అంటూ ప్రాధేయపడ్డారు. దీంతో కొంత మెత్తపడిన సీఎం అవసరం మేరకు కృష్ణా జలాలు అందించేలా హామీ ఇచ్చారు.

కలెక్టర్, ఎస్పీ బాగా పని చేస్తున్నారు

కలెక్టర్ రేవు ముత్యాలరాజు, ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ బాగా పని చేస్తున్నారని సీఎం కితాబిచ్చారు. ఒకరిద్దరు ఎమ్మెల్యేలు ఎస్పీ వ్యవహారంపై మొదటి నుంచి గుర్రుగా ఉంటూ వస్తున్నారు. ఆయన బదిలీకి యత్నాలు కూడా జోరుగు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం బస్సు ప్రయాణంలో ఎస్పీ ప్రస్తావనరాగా చంద్రబాబు కలెక్టర్, ఎస్పీ పనితీరును ప్రశంసించడమేకాక అదే తరహాలో పని చేయండంటూ నాయకులకు చురకలు అంటించారు. నేతలంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. పులికాట్ సరస్సు ముఖద్వారాలు తెరిపించడం కోసం గతంలో కలెక్టర్ పంపిన ప్రతిపాదనలను సీఎం దృష్టికి తీసుకురావడంతో రూ. 48 కోట్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదనంగా 2వేల ఇళ్లు, పింఛన్లు కూడా ఇవ్వాలని కలెక్టర్ కోరగా అన్నీ మంజూరు చేస్తామని సీఎం చెప్పారు.

ఏరియల్ సర్వే

సీఎం చంద్రబాబు శనివారం ఏరియల్ సర్వే నిర్వహించారు. మంత్రి సోమిరెడ్డి, కలెక్టర్ ముత్యాలరాజుతో కలిసి జరిపిన ఏరియల్ సర్వేలో వైఎస్‌ఆర్ నగర్‌లో ఇళ్ల నిర్మాణంతోపాటు వెంకటేశ్వరపురం వద్ద నిర్మిస్తున్న ఎన్టీఆర్ ఇళ్లు, నెల్లూరు బ్యారేజీ పనులను వీక్షించారు. నెల్లూరు, సంగం బ్యారేజీలను మూడు నెలల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తామన్నారు. పెన్నానది మధ్యలో చెట్లు ఉండడం చూసి ఈ నది మధ్యలో చెట్లు ఎలా వచ్చాయని కలెక్టర్‌ను ప్రశ్నించారు.

పర్యటన విజయవంతం

జిల్లాలో జరిగిన సీఎం పర్యటన విజయవంతం కావడంతో నేతలు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఐదున్నర గంటలపాటు ఎంతో ఉత్సాహంగా పర్యటనలో పాల్గొన్నారు. నేతల పని తీరుకన్నా అభివృద్ధి కార్యక్రమాలపైనే దృష్టిపెట్టారు. సాగునీటి సమస్య తీవ్రంగా మారుతోందన్న విషయాన్ని సీఎం దృష్టికి తేవడంలో జిల్లా నేతలు సక్సెస్ అయ్యారు. అవసరం మేరకు కృష్ణా జలాలు విడుదల చేసేలా సీఎంను ఒప్పించగలిగారు.

శభాష్ పోలీస్ : సీఎం

నెల్లూరు (క్రైం) జనవరి 6 : జిల్లాలో పోలీసింగ్ చక్కగా ఉంది...క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేస్తున్నారు..ఇదే స్ఫూర్తితో మున్ముందు కూడా పనితీరు ఉండేలా చూసుకోండి..ప్రజల్లో భరోసా కల్పించండంటూ సీఎం జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అభినందించారు. సీఎం జిల్లా పర్యటనలో భాగంగా పోలీసు యంత్రాంగం ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు నిర్వహణపై సీఎం సంతృప్తి చెంది శభాష్ అన్నారని ఎస్పీ సిబ్బందికి తెలిపారు. శనివారం సీఎం పర్యటన పూర్తిఅయిన తరువాత ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ పోలీసు అధికారులతో, సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసులు పనితీరు సరిగా ఉండదన్న అపవాదు తొలగిపోయేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. దీనికనుగుణంగానే జిల్లా పోలీసు యంత్రాంగం పనితీరులో మార్పులు వచ్చాయని, సీఎం పర్యటనలో సిబ్బంది నిబద్ధతతో పని చేశారని ఆయన కొనియాడారు.

శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించిన భక్తులు



రథంలో శ్రీశైల మల్లన్న

నెల్లూరు(సాంస్కృతికం), జనవరి 6 : భ్రమరాంబ సమేత శ్రీ శైలం మల్లికార్జునుడిని దర్శించుకొని నగర ప్రజలు శనివారం తరించి పోయారు. శ్రీశైలం నుంచి చెన్నైలో కల్యాణోత్సవానికి బయలు దేరిన శ్రీశైల మల్లికార్జున దివ్య రథం శుక్రవారం రాత్రి నగరానికి చేరింది. స్వామి భక్తులు న్యాయవాది, ఎస్‌వీఎస్ రాఘవేంద్రరావు స్వాగతం పలికిన అనంతరం రథం చిల్డ్రన్స్ పార్కు సాయి సదన్‌లో బస చేసింది. శనివారం ఉదయం, నెల్లూరు భరద్వాజ సంఘం, సాయిసదన్ ఆధ్వర్యంలో స్వామి వారి విశేష అభిషేక పూజలు ప్రత్యేక అలంకారం జరిగాయి. నగరానికి చెందిన పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయిసదన్ శ్రీనివాసులరెడ్డి జిల్లా ధర్మ ప్రచార మండలి అధ్యక్షుడు సీవీ సుబ్రహ్మణ్యం తదితరులు స్వామివారి రథానికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. అనంతరం రథం చెన్నైకి తరలి వెళ్లింది.

విద్యుత్ కార్మికులు

సమ్మెకు సిద్ధం!

- **27 నుంచి సమ్మె చేస్తామని నోటీసు**
- **ఉద్యోగ భద్రత, కాంట్రాక్టు వ్యవస్థ రద్దుకు డిమాండ్**

నెల్లూరు (సిటీ), జనవరి 6 : విద్యుత్ శాఖలో కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. కార్మిక సమస్యలపై కొంతకాలంగా ఆందోళనలు చేస్తూ వస్తున్న కార్మికులు చివరి అస్త్రంగా సమ్మెకు దిగుతున్నారు. ఈ నెల 27 నుంచి సమ్మె చేస్తామని నోటీసులను డివిజన్ల వారీగా అధికారులకు అందజేశారు.

2300 మంది కార్మికులు

విద్యుత్ శాఖలో కొన్నేళ్లుగా రెగ్యులర్ ప్రాతిపదికన పోస్టులు భర్తీ చేయడం లేదు. కాంట్రాక్టు పద్ధతిలోనే ఉద్యోగులను తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆ శాఖలోని జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలోని వివిధ విభాగాలలో 2300 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో మీటరు రీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు సిబ్బంది పీస్ రేటున పని చేస్తున్నారు. మిగతా వారు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారు. ఆ జీతాలు కూడా ప్రతి నెల ఇచ్చే పరిస్థితి లేదు. మీటర్ రీడర్లకు నెలకు ఐదు వేలలోపే ఆదాయం ఉంటోంది. దీంతో వారికి కుటుంబ పోషణ భారమవుతోంది. అలాగే షిఫ్ట్ ఆపరేటర్లు, మిగతా కార్మికులకు నెలకు రూ.10,900 ఇస్తున్నారు. అవేపనులు చేసే పర్మినెంట్ ఉద్యోగులకు మాత్రం నెలకు రూ.50వేల నుంచి రూ.60వేల వరకు జీతం వస్తోంది. అలాగే, కార్మికులు విధి నిర్వహణలో ఉంటూ ప్రమాదాల్లో చనిపోతే కేవలం రెండు లక్షలు మాత్రమే నష్టపరిహారం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. అయితే, అది విద్యుత్ శాఖలో అమలు కావడంలేదు. దీంతో కార్మికులు ఆందోళన బాటపట్టారు. అయినా ఆశించిన ఫలితం రాకపోవడంతో చివరగా సమ్మెకు దిగుతున్నారు.

డిమాండ్లు ఇవి..

- విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి తెలంగాణ, తమిళనాడు తరహాలో విద్యుత్ సంస్థలే కార్మికులకు వేతనాలను బ్యాంకుల ద్వారా చెల్లించాలి.
- కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.
- సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.
- మీటరు రీడర్లకు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు సిబ్బందికి పీస్‌రేటు విధానం రద్దు చేయాలి.
- ప్రమాదాల్లో చనిపోయిన కార్మికులకు నష్టపరిహారం రూ.20లక్షలు చెల్లించి ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి.

చికెన్ ధరలు

వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	79
లేయర్	60
స్కిన్ చికెన్	146
స్కిన్‌లెస్ చికెన్	167
లేయర్ మాంసం	102

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	90
లేయర్ లైవ్	60
స్కిన్ చికెన్	146
స్కిన్‌లెస్	172
లేయర్	102

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	37.060 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	560 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో :	3,150 క్యూసెక్కులు
ఆవిరి :	116 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం	: 10.6 అడుగులు
కనిగిరి కాలువ	:1575 క్యూసెక్కులు
ఎడమ కాలువ	: 850 క్యూసెక్కులు
కనుపూరు కాలువ:	500 క్యూసెక్కులు
బీపీఆర్ కాలువ	: 780 క్యూసెక్కులు
నెల్లూరుచెరువుకాలువ :	30 క్యూసెక్కులు

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	- 2,825
సవర (8 గ్రాములు)	- 22,600
వెండి కిలో ధర	- 42,100
వెండి గ్రాము ధర	- 42.10

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: రూ.800 నుంచి రూ.1400 వరకు


పండ్లు: రూ.600 నుంచి రూ. 800 వరకు





మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.



బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకొని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.



అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.

పజిల్ పూరించండి


	9		
7	2		
5	7	6	
4	6	?	8



నోరు తిరుగుతోందా?

FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి




జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి

sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)
జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం



విన్నపాలు వినవలె..



కలెక్టర్, మంత్రి నారాయణ



కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి


ప్రజల నుంచి..


ఆదాల ప్రభాకర్‌రెడ్డి


బీద మస్తాన్‌రావు


పరసా రత్నం


మేయర్ అజీజ్


బల్లి దుర్గాప్రసాద్‌రావు,


నువ్వుల మంజుల

వీఎస్‌యూకు నిధుల వరద

నెల్లూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): 'నా ఆలోచన ప్రకారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) ఒక ఆధునిక దేవాలయం. దీన్ని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నా. అయితే ఇక్కడ ఇంకా కొన్ని సమస్యలున్నాయి. వీటన్నింటిని పరిష్కరిస్తా. అత్యుత్తమ వర్సిటీగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటా. వీఎస్‌యూ అభివృద్ధికి ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేస్తా. అలానే రూ. 50 కోట్లను మంజూరు చేస్తా. ఈ నిధుల ద్వారా వీఎస్‌యూ ఉత్తమంగా తయారవుతుందనిఆశిస్తున్నా' అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. వెంకటాచలం మండలం కాకుటూరు వద్ద రూ.23కోట్లతో నిర్మించిన వీఎస్‌యూ భవనాలను చంద్రబాబు శనివారం ప్రారంభించారు. ముందుగా హెలీకాప్టర్‌లో 12.45గంటలకు వర్సిటీకి చేరుకున్నారు. అనంతరం నూతన భవనాలను ప్రారంభించారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. తదుపరి సీఎం ప్రసంగించారు. చదువుతోనే పేదరికం అంతమవుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదువుకోవాలని ఆకాంక్షించారు. సంపద కన్నా జ్ఞానం చాలా విలువైనదని చెప్పారు. చదువులు థియరిటికల్‌గానే కాకుండా ప్రాక్టికల్‌గా సాగినప్పుడే విద్యార్థులు ఎక్కువ జ్ఞానాన్ని సంపాదించుకోగలుగుతారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం వర్సిటీల్లో వర్చువల్ తరగతులను అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. అలానే వర్సిటీల్లో వైఫై కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఫైబర్ నెట్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు.

వీటన్నింటి ద్వారా విద్యార్థులు ఏ సందేహం వచ్చినా వెంటనే తెలుసుకునే అవకాశం ఏర్ప డిందన్నారు. 7వ తరగతి నుంచే విద్యార్థులు వినూత్నంగా ఆలోచించడం మొదలుపెడితే అద్భుతాలు సృష్టించగలుగుతారన్నారు. రాష్ట్రాన్ని విద్య, నాలెడ్జ్ హబ్‌గా తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. చదువుతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా చాలా ముఖ్యమని సీఎం సూచించారు. అందులో భాగంగా ప్రభుత్వం ఆదివారం 5కే రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



వీఎస్‌యూలో జరిగిన సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

● ఐటీపై దృష్టి పెట్టండి

ప్రస్తుత సమాజం ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీపై నడుస్తోందని, కాబట్టి ప్రతి విద్యార్థి ఐటీపై దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు. ఇటీవల రియల్ టైం గవర్నెన్స్‌ను పరిశీలించిన రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ ప్రశంసలు కురిపించారని పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో మౌజన్ హత్య జరిగిన 48 గంటల్లో నేరస్థులను పట్టుకోగలిగామంటే అందుకు టెక్నాలజీనే కారణమన్నారు. ప్రస్తుతం ఆలిండియా స్థాయిలో మన కాలేజీలు రెండో స్థానంలో నిలిచాయని, మొదటి స్థానంలో నిలిచేందుకు అందరూ కృషి చేయాలన్నారు.

● నెల్లూరీయులు మేధావులు

నెల్లూరు గడ్డపై పుట్టిన వారు అత్యంత మేధావులని సీఎం చంద్రబాబు కితాబిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఇక్కడి వారు ఉన్నత స్థానంలో ఉన్నారని కొనియాడారు. వీరంతా సహకరిస్తే వీఎస్‌యూను మరింత అభివృద్ధి చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా వీఎస్‌యూకు సీఎం వరాలజల్లు కురిపించారు. వర్సిటీ అభివృద్ధికి అన్నీ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

● ఘన సన్మానం

అనంతరం వీఎస్‌యూ పాలక మండలి, టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు గజమాలలతో సీఎంను సన్మానించారు. కాగా సీఎం పర్యటన వ్యవహారాలను మంత్రులు సోమిరెడ్డి, నారాయణ, కలెక్టర్ ముత్యాలరాజు, ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణలు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వీసీ వీరయ్య, మేయర్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాజీ మంత్రులు పరసారత్నం, బల్లి దుర్గాప్రసాద్, డీసీసీబీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, రాజధాని అభివృద్ధి కమిటీ సభ్యుడు బీద మస్తాన్‌రావు, టీడీపీ నేత పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు, నాయకులు కంభం విజయరామిరెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జ్యోత్స్నలత, నువ్వుల మంజుల, తదితరులు పాల్గొన్నారు. మిత్రపక్షమైన బీజేపీ నుంచి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

అపర భగీరథుడు సీఎం : సోమిరెడ్డి

సభలో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ అపర భగీరథుడు సీఎం చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదును ఐటీ హబ్‌గా మార్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అదే విధంగా ఇప్పుడు రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడినా ఆయనకున్న ప్రపంచ గుర్తింపు ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీకి ఇంకా చాలా వసతులు కల్పించాల్సి ఉందని, సీఎం ఆశీస్సులు ఈ వర్సిటీకి అవసరమని అన్నారు.

మీరు చాలా ట్రెండీ సార్..

▶▶ ముఖ్యమంత్రికి ఓ విద్యార్థిని కితాబు

▶▶ చిరునవ్వులు చిందించిన చంద్రబాబు

వెంకటాచలం,జనవరి 6 : మీరు చాలా ట్రెండీగా ఉంటారు సార్... అంటూ ముఖ్యమంత్రికి ఓ విద్యార్థిని కితాబిచ్చారు. అరుదుగా నవ్వే చంద్రబాబు నాయుడు ఆ మాటలకు చిరునవ్వులు చిందించారు. ఈ సంఘటన కాకుటూరులోని విక్రమసింహపురి విశ్వవిద్యాలయం(వీఎస్‌యూ)లో శనివారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం వీఎస్‌యూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నెల్లూరు డీకేడబ్ల్యూ కళాశాలలో బీఎస్సీ చదువుతున్న మనోజ్ఞ అనే విద్యార్థిని ముఖ్యమంత్రితో మాట్లాడారు. ప్రభుత్వం కళాశాలల్లో ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానం బాగుందని, దాని వల్ల తాము కళాశాలలకు విధిగా హాజరవుతున్నామన్నారు. అదే విధంగా వర్చువల్ తరగతి గదుల వల్ల తమకు ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు.విద్యా విధానంలో కూడా సాంకేతికతను ప్రవేశపెట్టడం తమకు సంతోషంగా ఉందని చెప్పారు. మీరు ఇచ్చిన సైకిళ్ల వల్ల ఎంతోమంది అమ్మాయిలు తమ చదువును కొనసాగిస్తున్నారని, అన్ని తరగతుల బాలికలకు కూడా ఈ సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని తెలిపారు. చివరిగా మీరు చాలా ట్రెండీగా ఉంటారు సార్ అని అనడంతో సభలో నవ్వులు విరిశాయి. అందరితో పాటు ముఖ్యమంత్రి కూడా చిరునవ్వులు చిందించారు. అనంతరం వీఎస్‌యూలో మెరైన్ కోర్సు చదువుతున్న శాంతి రోమి అనే విద్యార్థిని మాట్లాడుతూ మీరు ప్రవేశ పెట్టిన విద్యోన్నతి పథకం ఎంతో ప్రయోజనకరమైనదని ప్రశంసించారు. ఈ పథకం ద్వారా పేదవారు కూడా విదేశీ విద్య పొందడానికి అవకాశం కలిగిందన్నారు. సమర్థుడైన వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం తమకు సంతోషంగా ఉందన్నారు. మీరు మాకు అన్ని విషయాల్లోనూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని హహబూబ్ అనే పీజీ విద్యార్థి అన్నారు. సమస్యలపై పట్టువీడని పోరాటం చేస్తూ అలెగ్జాండర్‌ను గుర్తు చేస్తున్నారని కొనియాడారు. నదుల అనుసంధానం చేయడం ద్వారా మీరు అపర భగీరథుడనిపించుకున్నారని ప్రశంసించారు. వీఎస్‌యూలో బయోటెక్నాలజీలో రీసెర్చ్ స్కాలర్ గాయత్రి మాట్లాడుతూ తిరుపతిని విద్యా కేంద్రంగా మార్చడంలో ఎనలేని కృషి చేశారన్నారు. విద్యార్థుల మాటలకు స్పందించిన ముఖ్యమంత్రి నేటి విద్యార్థులు విజన్‌లో తమను మించిపోతున్నారని అభినందించారు.

నాయుడుపేట

నాయుడుపేట - నాయుడుపేట రూరల్ - పెళ్లకూరు - ఓజిలి

త్యాగరాజస్వామి చతుర్థ వార్షిక ఆరాధన

నాయుడుపేట, జనవరి 6: మండలంలోని తిమ్మాజికండ్రిగలో త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం గోపూజ, గణపతి పూజ, హోమాలు నిర్వహించారు. అంజూరు బ్రదర్స్ నాదస్వరవిద్వాన్ కార్తీక్‌చే గొప్పనాదస్వర కచేరి నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్య, సుబ్రహ్మణ్యం, బాబు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తం

73 మద్యం సీసాల స్వాధీనం

తడ, జనవరి 6: అక్రమంగా విక్రయిస్తున్న 73 మద్యం బాటిళ్లను సీసాలను ఎస్ఐ దాసరి వెంకటేశ్వరరావు పట్టుకున్నారు. సూళ్లూరుపేట మండలం అటకానితిప్ప వద్ద కొనుగోలు చేసిన మద్యం సీసాలను స్థానిక గుమ్మిడిపూడి కాలనీ వద్ద విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాన్, బైక్ ఢీకొని ఒకరికి గాయాలు

తడ, జనవరి 6: వ్యాన్, బైక్ ఢీ కొని ఒకరికి గాయాలయ్యాయి. తమిళనాడు ఆరంబాకానికి చెందిన ఆర్. రామన్ గుమ్మడిపూడిలో పనిచేస్తున్నాడు. శనివారం విధులకు వెళ్లి సాయంత్రం తిరిగి బైక్‌పై స్వగ్రామానికి వస్తూ మార్గ మధ్యంలో రామాపురం జాతీయ రహదారి వద్ద ఎదురుగా వస్తున్న వ్యాన్‌ను బైక్ ఢీకొనడంతో రామన్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అతనిని చికిత్స నిమిత్తం చెన్నైకు తరలించారు.

ఆర్టీసీ డీఎంను కలిసిన ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ నాయకులు

సూళ్లూరుపేట, జనవరి 6: సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన టీకే స్వామిని శనివారం డిపో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతించారు. డిపో అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని అసోసియేషన్‌కు చెందిన బీ.సురేష్, ఎంఎస్ మణెమ్మ, ఎ.కోటయ్య, మూర్తి డీఎంకు తెలిపారు.

పందుల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు



కమిషనర్‌కు బాలుడ్ని చూపిస్తున్న తల్లిదండ్రులు

నాయుడుపేట, జనవరి 6: పట్టణంలోని మార్కెట్ సెంటర్ వద్ద శనివారం పందులు దాడి చేయడంతో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. పారిశుధ్యంపై పరిశీలిస్తూ ఆ సమయంలో ఇన్‌చార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు ఆ ప్రాంతానికి రావడంతో గాయపడిన బాలుడిని ఆయనకు చూపించారు. బాలుడిని ఆసుపత్రికి తరలించారు.

సినిమా గైడ్

నాయుడుపేట

శ్రీవెంకటేశ్వర	:	ఎంసీఏ
మురారి	:	ఆక్సిజన్
సీఎస్ తేజ	:	హలో

సూళ్లూరుపేట

శ్రీలక్ష్మి	:	ఎంసీఏ
ఎన్‌వీఆర్	:	హలో

పంచాయతీ నిధుల స్వాహాపై రగడ



ఓజిలి: అధికారులను నిలదీస్తున్న టీడీపీ నాయకులు



చిట్టమూరు: బహుమతులు అందజేస్తున్న ఎంపీడీవో



తడ: మాట్లాడుతున్న జడ్పీటీసీ శ్రీధర్

- ఎంపీడీవోకి భాగముందని ఆరోపణ
- 'జన్మభూమి'లో అధికారుల నిలదీత

రాచపాళెం(ఓజిలి), జనవరి 6: మండలంలోని రాచపాళెంలో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభ రసాభాసగా మారింది. పంచాయతీ నిధులు స్వాహా చేసిన సర్పంచిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం ఏమిటంటూ టీడీపీ నాయకులు మధుసూదన్‌రాజు అధికారులను నిలదీశారు. పంచాయతీలో రూ.26 లక్షల స్వాహా జరిగిందని, దీనిలో ఎంపీడీవోకు కూడా భాగం ఉందని ఆరోపించారు. పంచాయతీ పరిధిలో భూముల కొనుగోలు వ్యవహారంలో పతంజలి సంస్థనుంచి ఈ మొత్తం నిధులు సమకూరాయని, వీటిపై ఎలాంటి లెక్కలు లేకుండా స్వాహా చేసిన విషయం తెల్చిచెప్పినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈనిధులు విషయం తేల్చేవరకు జన్మభూమి వద్దంటూ పట్టుబట్టారు. దీంతో టీడీపీ సీనియర్ నాయకుడు వల్లూరు సూర్యప్రకాశరావు, మండల కన్వీనరు విజయకుమార్‌నాయుడు సర్దిచెప్పి కార్యక్రమాన్ని కొనసాగించారు. సమావేశంలో కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే ఖలీల్, యువత అధ్యక్షుడు కీర్తిపాటి అర్జున్‌రాజు, ఈవోపీఆర్‌డీ బాలాజీరావు పాల్గొన్నారు. గర్భిణులకు సీమంతం చేశారు.

ఉప్పలమర్తి, మెట్టు గ్రామాల్లో..

చిట్టమూరు, జనవరి 6: మండలంలోని ఉప్పలమర్తి, మెట్టు గ్రామాల్లో సర్పంచులు మురళి, అంకమ్మ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ఎల్లశిరి మంజులమ్మ, టీడీపీ మండల కన్వీనర్ కిషోర్‌నాయుడు మాట్లాడారు. అనంతరం మహిళలకు కుర్చీలాట, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎంవీ కృష్ణయ్య, చిన్నారావు, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కారిజాతలో..

తడ, జనవరి 6: మండలంలోని కారిజాతలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీధర్ పాల్గొని లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణయ్య, టీడీపీ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు బొమ్మన పళణి, ఏఎంసీ చైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి, సీనియర్ టీడీపీ నేత మునిరెడ్డి, ఉపమండలాధ్యక్షులు రామకృష్ణ, సర్పంచు పాల్గొన్నారు. కొండూరు గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ జయజయరావు ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది.

పేదల సంక్షేమమే ధ్యేయంగా 'జన్మభూమి'



జువ్వలపాళెంలో మాట్లాడుతున్న మాధవరెడ్డి



ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, అధికారులు

నాయుడుపేటరూరల్, జనవరి 6: పేదల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని జువ్వలపాళెంలో శనివారం జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మర్లపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, వేనాటి సతీష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.

నాయుడుపేటలో..

పట్టణంలోని 9వ వార్డుకు సంబంధించి అమరాగార్డెన్‌లోని ప్రాథమిక పాఠశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, నగరపంచాయతీ చైర్‌పర్సన్ మైలారి శోభారాణి పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కన్నెమ్మ, తహసీల్దార్ మైత్రేయ, ఎంపీడీవో శివయ్య, సర్పంచులు విజయమ్మ, నాగిరెడ్డి కల్పన, నాగిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, బిరదవాడ నారాయణ, రవి, ఎంఈవో నలమాకుల శ్రీనివాసులు, కమిషనర్ ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్లు వహీద, ఖాదర్‌బాషా, శేషం మునిగోపీ, పాజర్ల లోకనాథం, ఆర్ఐ శిరీష తదితరులు పాల్గొన్నారు.

దుగరాజపట్నం పోర్టుతో సంపూర్ణాభివృద్ధి

నాయుడుపేట, జనవరి 6: దుగరాజపట్నం ప్రాంతంలో సహజసిద్ధ సముద్రబెర్త్‌లు ఉండటంతో పోర్టుకు ఎంతో అనుకూలమైందని, ఈ ప్రాంతంలో పోర్టు ఏర్పాటు చేస్తే పోర్టుతో పాటు అనుబంధ సంస్థల ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు ఉంటాయని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దుగరాజపట్నంలో పోర్టును ఏర్పాటు చేస్తే జలమార్గం ద్వారా రవాణా అత్యంత చౌకగా ఉంటుందన్నారు. తద్వారా ప్రజలకు పన్నుల భారం తగ్గుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టే ఈ పోర్టు ద్వారా ఈ ప్రాంతాల్లో అభివృద్ధితోపాటు అనేక మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం ఉందని, ఈ విషయం క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు, నిరుపేదలకు అందజేస్తున్న ఉచిత విద్యుత్‌లో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు అమరావతి రామయ్య, డాక్టర్ రంగినేని కృష్ణయ్య, నార్నేపాటి శివప్రసాద్‌శర్మ, కొండూరు సుబ్రహ్మణ్యంరాజు, శ్రీరాంనాగరాజు, రవి పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నాయుడుపేట, జనవరి 6: భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే జయంతి వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను యూటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు ఒక్కటే ఈ సమాజాన్ని మార్చగలదని నమ్మి ఆచరించిన గొప్ప వ్యక్తి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రేమలత, యూటీఎఫ్ నాయకులు సాయిమోహన్, సుబ్బారావు, ప్రసాద్, చిరంజీవి, రాజ్యలక్ష్మి, మల్లిసుబ్బారావు, వసంతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ నగర పంచాయతీగా తీర్చిదిద్దుతాం

నాయుడుపేట, జనవరి 6: పట్టణాన్ని రాష్ట్రంలోని ఆదర్శవంత నగరపంచాయతీగా తీర్చిదిద్దుతున్నామని ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మునిరత్నంనగర్‌లో శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారి శోభారాణితో కలిసి రూ.15 లక్షలతో చేపట్టనున్న సిమెంట్‌రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మట్టిరోడ్లు లేకుండా దాదాపు సిమెంట్‌రోడ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. స్వచ్ఛందంగా ఆక్రమణల తొలగింపును ఈ ప్రాంతంలో పర్యటించిన సీఎం చంద్రబాబు గుర్తించారన్నారు. పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంతోపాటు ఆటో కార్మికుల కోసం ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆక్రమణల్లో నిర్వాసితులైనవారికి పక్కాగృహాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శేషం మునిగోపీ, పాజర్ల లోకనాథం, మొండెం బాబు, రేవతి, వెంకటలక్ష్మి, లీలావతి, కుమార్ ఆల్గొన్నారు



సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, చైర్‌పర్సన్ శోభారాణి

సూళ్లూరుపేట



చట్టాలపై అవగాహన అవసరం

సూళ్లూరుపేట, జనవరి 6: విద్యార్థి దశనుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూళ్లూరుపేట సివిల్ కోర్టు న్యాయమూర్తి హరిత చెప్పారు. శనివారం దామానెల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో న్యాయమూర్తులు హరిత, గాయాత్రి పాల్గొని చట్టాలపై వివరించారు. న్యాయవాదులు పీ.లక్ష్మయ్య, ఎల్.గణపతి, ధర్మాప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యాసామగ్రి పంపిణీ

సూళ్లూరుపేట, జనవరి 6: విద్యార్థులను ప్రోత్సహించేందుకు సూళ్లూరుపేటలో లిటిల్‌స్టార్స్, ఫ్యూచర్‌స్టార్స్ కార్యక్రమాలను చలువాది నరసింహారావు, సుంకర హరీష్‌లు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. అమెరికాకు చెందిన కె. ప్రియతం కుటుంబసభ్యులు దాతృత్వంతో నోట్ పుస్తకాలు, పెన్నులు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు సమకూర్చారు. వీటిని కమిషనర్ రాజగోపాల్‌రావుతో పాటు దాతలు విద్యార్థులకు అందజేశారు. హెచ్‌ఎం ఫణివేణి సంస్థ నిర్వాహకులకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

చెన్నైకి ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

సూళ్లూరుపేట, జనవరి 6: దొరవారిసత్రం మండలం నేలపట్టు వద్ద ఇసుక డంప్ చేసి చెన్నైకు తరలిస్తున్న లారీని శనివారం కోటపోలూరు క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై ఇంద్రసేనారెడ్డి పట్టుకున్నారు. ఏపీ 26 టీడీ 1314 లారీలో ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు కాపు కాసి పట్టుకున్నారు. డ్రైవర్ రామయ్యను అదుపులోకి తీసుకున్నారు. ఈ లారీ నాయుడుపేటకు చెందిన మల్లికార్జున్‌దిగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీసిటీ స్టాల్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి

తడ, జనవరి 6: సీఎం చంద్రబాబు నాయుడు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని కోడూరుపాడు గ్రామసభలో పాల్గొన్నారు. ఆ సభలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో శ్రీసిటీ ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



కొత్త దుస్తులతో చిన్నారులు

చిట్టమూరు, జనవరి 6: మండలంలోని కారింపాకదిబ్బ గిరిజన కాలనీ ప్రాథమిక, అంగనవాడీ పాఠశాలలో విద్యార్థులకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. ఇదే పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్న జీ విజయ తన సొంత నిధులతో 32 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. అరవపాళెం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనరసిహరావు పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

నాయుడుపేటరూరల్, జనవరి 6: పట్టణంలోని సినీ థియేటర్ల వీధిలో శనివారం రాత్రి ఓ యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందడాన్ని స్థానికులు గుర్తించారు. మృతుడుకి 27 ఏళ్ల వయసు కలిగి జీన్సు ఫ్యాంటు, టీ షర్టు ధరించి ఉన్నాడు. మృతుని వివరాలు తెలియరాలేదు.

పడకేసిన పంచాయతీ పాలన!

- భవన నిర్మాణాల్లో జాప్యం
- పుణాదులకు నోచని 3 భవనాలు
- శిథిలావస్థలో ఐదు కార్యాలయాలు



నిర్మాణం పూర్తయిన తాడిమేడు పంచాయతీ భవనం



శిథిలావస్థలో మల్లాం పంచాయతీ కార్యాలయం

చిట్టమూరు, జనవరి 1: పంచాయతీలకు పూర్తిస్థాయిలో భవన వసతి లేకపోవడంతో పాలన గాడితప్పింది. పంచాయతీ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరై నాలుగేళ్లు పూర్తవుతున్నా నిర్మాణాల్లో జాప్యం జరుగుతోంది. కొన్ని చోట్ల పూర్తిస్థాయిలో పనులు జరిగినసప్పటికీ, కొన్ని చోట్ల అసంతృప్తి నిర్మాణాలతో దర్శనమిస్తుండగా, మరికొన్ని చోట్ల అసలు పునాదులకే నోచుకోలేదు. దీంతో శిథిలావస్థకు చేరిన భవనాలతో పాలకులు అవస్థ పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ పాలన మెరుగుపరిచేందుకు మండలంలోని 11 పంచాయతీలకు భవనాలు మంజూరు చేసింది. ఒక్కో దానికి రూ.13 లక్షల కేటాయించింది. అయితే పనులు చేపట్టన కాంట్రాక్టర్లు నిధులు చాలవని నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిపివేశారు. దీంతో స్పందించిన ప్రభుత్వం భవన నిర్మాణాలకు మరికొంత నిధులు మంజూరు చేసింది. దీంతో మండలంలోని గునపాటిపాళెం, పెళ్లకూరు, ఈశ్వరవాక, మొలకలపూడి, రంగనాథపురం, ఎల్లూరు, తాడిమేడు, ఆరూరు, ఎల్లశిరి పంచాయతీల్లో భవనాలు పూర్తి చేసి ప్రారంభించారు. కోగిలి, బురదగాలి కొత్తపాళెం, చిట్టమూరు, ఉప్పలమర్తి పంచాయతీల్లో నిర్మాణాలు చేపటాల్సి ఉండగా వీటిలో ఉప్పలమర్తి పంచాయతీ భవనం మాత్రం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మూడు పంచాయతీల్లో ఇప్పటికీ పనులు చేపట్టలేదు.

నాణ్యతా ప్రమాణాలకు తూట్లు

మండలంలో నిర్మించిన పంచాయతీ భవనాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్న ఆరోపణలున్నాయి. కొన్ని పంచాయతీ భవనాలు పునాదుల నుంచి నాశిరకంగా నిర్మించారని, దీంతో ఇవి దీర్ఘకాలం పటిష్టంగా ఉండవని బహిరంగంగా చెబుతున్నారు. కొన్ని భవనాల్లో మరుగుదొడ్లు పూర్తి స్థాయిలో చేపట్టలేదు. నిబంధనల ప్రకారం పనులు చేపట్టలేదన్న విమర్శలు ఉన్నాయి. అప్పట్లో ఇసుకపై ఆంక్షలు ఉండటంతో భవనాలకు నాణ్యమైన ఇసుక వాడలేదన్న ఆరోపణలు లేకపోలేదు.

మేజర్ పంచాయతీల్లో భవనాలు నిల్

మండలంలోని మేజర్ పంచాయతీలైన కోగిలి, బురదగాలి కొత్తపాళెం, చిట్టమూరులో పంచాయతీ భవనాలు మంజూరైన ఇప్పటికీ పాలకులు నిర్మాణ పనులు చేపట్టలేదు. ఉన్న భవనాలు శిథిలావ్యవస్థలో ఉన్నప్పటికీ పాలక మండలి సభ్యులు నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో అధికారులు తలలుబాదుకుంటున్నారు. ఓవైపు ఉన్నతాధికారులు ఒత్తిడి, మరోవైపు స్థల సేకరణలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా పనులు చేపట్ట లేదని తెలుస్తోంది. దీంతో పంచాయతీ పాలన చెట్లకిందనే సాగుతోంది. ఈ క్రమంలో అధికారులు పత పంచాయతీ భవనాలు చూపి కొత్తగా మంజూరైన భవనాలు రద్దు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

శిథిలావస్థలో ఐదు భవనాలు

ఐదు పంచాయతీల భవనాలు శిథిలావస్థకు చేరాయి. నార్తువత్తూరు, అరవపాళెం, చిల్లమూరు, మల్లాం, గునపాడు పంచాయతీల్లో భవన వసతి లేక పంచాయతీ పాలన గాడితప్పింది. పంచాయతీ భవనాలు లేకపోవడంతో ప్రజలకు పాలకులు, అధికారులు అందుబాటులో ఉండటం లేదు. రికార్డులు దాచుకొనేందుకు కూడా వసతి లేదు. ఈ భవనాల నిర్మాణాలకు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపించినప్పటికీ మంజూరులో జాప్యం జరుగుతోంది.

నిధులు లేమితో పూర్తికాని భవనాలు



పంచాయతీ భవనాలకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు చాలకపోవడంతో భవన నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో జరగలేదు. కొన్ని భవనాలు ప్రారంభించినా అరకొర పనులు నిలిచిపోవడంతో నూతన భవనాలను ఉపయోగించడం లేదు. ప్రభుత్వం నిధులు వెచ్చిస్తే పంచాయతీ భవనాలు పూర్తవుతాయి.

- చిగురవాడ మురళి, సర్పంచు, ఉప్పలమర్తి

రికార్డులకు రక్షణ లేదు



మేజర్ పంచాయతీల్లో భవనాలు లేకపోవడంతో రికార్డులకు రక్షణ లేదు. మల్లాం పంచాయతీ భవనం శిథిలమై పరిపాలన పరంగా ఇబ్బందిగా ఉంది. కార్యాలయం లేకపోవడం వలన ప్రజలకు అందుబాటులో ఉండలేకపోతున్నాం. నిర్మాణాలు జరిగిన భవనాలకు కిటికీలు, డోర్లు, మరుగు దొడ్లు సిద్ధం చేయాలి.

- వెంకటేశ్వర్లు కార్యదర్శి (మల్లాం)

నిధుల చాలకనే నిర్మాణాల్లో జాప్యం



మండలంలో 23 పంచాయతీల్లో 11 భవనాలు పూర్తి చేశారు. నిధులు చాలక చిన్నచిన్న పనులు నిలిపివేశారు. నిధుల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. పూర్తి స్థాయిలో పనులు చేయించి పాలక మండలకి అప్పగిస్తాం. చిట్టమూరు, బురదగాలికొత్తపాళెం, కోగిలి మేజర్ పంచాయతీ భవనాలు పూర్తయ్యేలా చూస్తాం.

- వీరబ్రహ్మం ఈవోపీఆర్‌డీ (చిట్టమూరు)

పక్షుల పండుగను పురస్కరించుకొని భారీ ర్యాలీ

సూళ్లూరుపేట, జనవరి 6: పక్షుల పండుగ ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న నేపథ్యంలో శనివారం సూళ్లూరుపేటలో పెద్ద ఎత్తున ఫ్లెమింగో ర్యాలీ నిర్వహించారు. జూనియర్ కళాశాల ఆవరణం నుంచి సుమారు 5వేల మంది విద్యార్థులతో హోలిక్రాస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. జూనియర్ కళాశాల ఆవరణలో మాజీ మంత్రి పరసా రత్నం, మున్సిపల్ చైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, ఆర్డీవో శీనానాయక్ పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఫ్లెమింగో టోపీలు, టీషర్టులతో విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. పర్యాటకశాఖ జిల్లా అధికారి నాగభూషణం, డీఎవో హిమశైలజ, ఏఎంసీ ఛైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి, చెంగాళమ్మ ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో శివప్రసాద్, ఎంఈవో కటారి ఉదయ్‌కుమార్, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

ర్యాలీలో దాహం.. దాహం

ఈ ర్యాలీ కోసం విద్యార్థులను 8.30 గంటలకే కళాశాల ఆవరణకు తీసుకువచ్చారు. 10.30 గంటల వరకు ర్యాలీ ప్రారంభించకుండా ముఖ్య అధికారుల కోసం ఎదురు చూస్తూ గడిపారు. సకాలానికి విచ్చేసిన రాజకీయ నేతలు మాత్రం అక్కడ వేస్తున్న షెడ్లలో తలదాచుకోగా.. విద్యార్థులు మాత్రం ఎండలో మలమలమాడాల్సి వచ్చింది. ఈ పండుగను నిర్వహించే ఏజెన్సీ తాగునీరు సరఫరా చేయాల్సి ఉంది. అయితే 5వేల మంది విద్యార్థులు ఉండగా 100 బాటిళ్ల నీరు సరఫరా చేయడంతో పలువురు విద్యార్థులు నీటి కోసం తహతహలాడారు.



ఫ్లెమింగో ర్యాలీని ప్రారంభిస్తున్న పరసా, నూలేటి

మన్నారుపోలూరులో ‘జన్మభూమి-మాఊరు’



సీమంతం చేసి ఆశీర్వాదిస్తున్న నూలేటి విజయలక్ష్మి

సూళ్లూరుపేట, జనవరి 6: స్థానిక మున్సిపల్ పరిధిలోని మన్నారుపోలూరులో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీమంత్రి పరసా రత్నం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ పథకాలను వివరించారు. ఛైర్ పర్సన్ నూలేటి విజయలక్ష్మి గర్భిణులకు సీమంతం చేయించి ఆశీర్వాదించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి, చెంగాళమ్మ ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.

పెళ్లకూరు, జనవరి 6: మండలంలోని పాలచ్చూరు, రోసనూరు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు, రుణమాఫీ పత్రాలు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ సీనియర్ నాయకుడు అక్కరపల్లి గోపాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ దొమ్మరాజు సత్యనారాయణరాజు, మండల ప్రత్యేకాధికారి నాగజ్యోతి, తహసీల్దార్ నాగరాజలక్ష్మి, ఎంపీడీవో నాగప్రసాద్, ఎం ఈవో సుబ్రహ్మణ్యం, ఏవో శశిధర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్‌కుమార్, ఐకేపీ ఏపీఎం పద్మమ్మ, మునికుమారి, సర్పంచు పూడేటి నాగరాజమ్మ పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకలు అందిస్తున్న అధికారులు

విద్యార్థులకు అభినందన

ఉదయగిరి, జనవరి 6: నెల్లూరులోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 5న నిర్వహించిన ప్రాజెక్టు ఎక్స్‌పోలో స్థానిక మెరిట్స్ కళాశాల ఈసీఈ బ్రాంచ్ విద్యార్థులు ప్రతిభ కనపరిచి అవార్డు దక్కించుకొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్‌రెడ్డి ఆ విద్యార్థులను శనివారం అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వోడీ ఎన్‌వీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నారున్నా.. నీరేది..!

» కరుణించని వరుణుడు » మేతకు వదిలేసిన రైతులు » వ్యవసాయమంటేనే ఆందోళన



నీరు లేక వదిలేసిన నారుమడి

ఉదయగిరిరూరల్, జనవరి 5: మెట్ట ప్రాంతమైన ఉదయగిరిలో కరువు కోరలు చాస్తుండటంతో రైతులు వ్యవసాయమంటేనే హడలిపోతున్నారు. ఈ ఏడాది రబీ సీజన్ ప్రారంభంలో కొద్దిపాటి వర్షాలు కురవడంతో రైతులు అన్నిరకాల పంటలు సాగు చేసేందుకు సమయాత్తమయ్యారు. అందులో భాగంగానే విస్తారంగా వరిసాగు చేసేందుకు రేయింబవళ్లు కష్టపడి సుమారు రూ.5 వేలు ఖర్చు చేసి నారుమడులు సిద్ధం చేశారు. అనంతరం వరుణుడు కరుణించకపోవడంతో నారుమడులను వదిలేశారు. ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు మండలాల్లో రబీ సీజన్‌లో 3,500 హెక్టార్లలో వరి సాగు చేయాల్సి ఉండగా కేవలం బోర్ల కింద 1600 ఎకరాలు సాగు చేశారు. అది కూడా నీరులేక కొన్ని ప్రాంతాల్లో ఎండిపోతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో దిగుబడి లేక రైతులు అల్లాడుతున్నారు. అరకొరగా సాగు చేసిన ఆరుతడి పంటలు సైతం చేతికందేలా లేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఏడెకరాలకు వేసిన నారుమడి వదిలేశా..



రూ.30 వేలు ఖర్చు చేసి ఏడు ఎకరాల్లో వరి పంట సాగు చేసేందుకు నారుమడి సిద్ధం చేశా. వరుణుడు కరుణించకపోవడంతో పాటు బోర్లలో నీరు అడుగంటడంతో వరి సాగు చేయలేదు. దీంతో నారుమడిని పశువులకు వదిలేశా.

- దేవసాని శ్రీనివాసులురెడ్డి, రైతు, కృష్ణారెడ్డిపల్లి

శ్రమ వృథా



వర్షాలు కురుస్తాయన్న ఆశతో వరి సాగు చేద్దామని నారుముడులు పోసిన రైతులకు శ్రమ, పెట్టుబడులు వృథా అయ్యాయి. ఐదేళ్లుగా ఇవే కష్టాలు పునరావృతమవుతుండటంతో వ్యవసాయమంటే భయమేస్తుంది. ఇక పంటలు సాగు చేయలేం.

- అంబటి వెంకటేశ్వర్లు, రైతు, గుడినరవ

సంక్షిప్తం

ఆధ్యాత్మిక దంపతులతో నేడు ఆత్మజ్ఞాన ప్రబోధం

వింజమూరు, జనవరి 6: కనిగిరికి చెందిన ఆధ్యాత్మిక దంపతులైన కృష్ణారెడ్డి, అరుణలచే స్థానిక సాయిబాబా ఆలయంలో ఆదివారం ఆత్మజ్ఞానం ప్రబోధం జరుగుతుందని పిరమిడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఏడేళ్లుగా కనిగిరి పరిసర గ్రామాల్లో ధ్యానం, ఆత్మజ్ఞానం ప్రచారం చేస్తూ ఎందర్నో ఆరోగ్యవంతులగా చేశారన్నారు. జ్ఞాన తరగతులకు హాజరయ్యే వారికి ప్రసాదంతోపాటు క్యాలెండర్ అందచేస్తామన్నారు.

రైల్వేలైన్‌కు నిధులు విడుదల చేయాలి

వింజమూరు, జనవరి 6: వెనుకబడ్డ ప్రాంతాభివృద్ధికి దోహదపడే శ్రీకాళహస్తి-నడికుడి రైల్వే మార్గ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేందుకు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భారీగా నిధులు విడుదల చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడు ఎం.మాలకొండారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ నుంచి వయా గూడూరు మీదుగా బెంగళూరుకు కొత్త ఇంటర్‌సిటీ రైలును మంజూరు చేయాలన్నారు. విశాఖ రైల్వే జోన్‌ను ఈ సమావేశంలోనే ప్రకటించాలన్నారు. కావలి స్టేషన్‌లో సూపర్‌కోచ్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నేడు రాచవారిపల్లికి ఎమ్మెల్యే రాక

దుత్తలూరు, జనవరి 6: మండలంలోని రాచవారిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించే జన్మభూమి-మాఊరు గ్రామసభకు ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు హాజరవుతారని టీడీపీ మండల కన్వీనర్ ఉండేలా గురవారెడ్డి శనివారం తెలిపారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

సీతారామపురం, జనవరి 6: మండలంలోని సంజీవరెడ్డినగర్, దేవమ్మచెరువు గ్రామాల్లో ఆనారోగ్యంతో మృతి చెందిన బండారు లక్ష్మీనారాయణమ్మ, జీ.నారాయణమ్మల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున చంద్రన్న బీమా నగదును టీడీపీ మండల కన్వీనర్ చెన్నకేశవులు శనివారం అందచేశారు. ఇరువురి మృతురాళ్లకు రూ.2 లక్షల చంద్రన్న బీమా వర్తిస్తుందని, మిగిలిన రూ.1.95 లక్షలు ప్రక్రియ పూర్తయిన వెంటనే అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ చిన్నప్ప, బీమామిత్ర అంకమ్మ, దేవమ్మచెరువు సర్పంచు శీనమ్మ, టీడీపీ నాయకులు బీ.శ్రీనివాసులు పాల్గొన్నారు.



నగదు అందిస్తున్న చెన్నకేశవులు

ప్రజా సమస్యల పరిష్కారానికే ‘జన్మభూమి’



ఉదయగిరిరూరల్: నాటకం ప్రదర్శిస్తున్న విద్యార్థులు



వరికుంటపాడు: పత్రాలు అందుకొంటున్న విద్యార్థినులు

ఉదయగిరిరూరల్, జనవరి 6: ప్రజా సమస్యల పరిష్కారానికు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని తహసీల్దారు టీ.వెంకటసునీల్, ఎంపీడీవో ఫణిపవన్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని మిట్టపల్లి, పుల్లాయపల్లి గ్రామాల్లో సర్పంచులు గడ్డం పద్మావతి, పోకల రమణమ్మ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందచేశారు. వైద్యఆరోగ్య, పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. మిట్టపల్లిలో మరుగుదొడ్లు నిర్మించుకొని ఏడాది కావస్తున్నా బిల్లులు చెల్లించలేదని, ఆరు నెలలుగా ఉపాధి హామీ పనులు పెట్టడంలేదని ఏపీవో కిశోర్‌ను నిలదీశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు, టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మోహన్‌రావుచౌదరి, నాయకులు గడ్డం శ్రీనివాసులు, పోకల ప్రభాకర్, ఏవో జహీర్, ఏపీవో కాంతారావు, ఎంఈవో మోహన్‌రావు, ఏఈలు కరీముల్లా, వెంటేశ్వరరావు, మాల్యాద్రి, సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల నాటికలు

మండలంలోని మిట్టపల్లిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలు సభికులను అకట్టుకొన్నాయి. గడ్డంవారిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్‌వీ నారాయణరావు విద్యార్థులచే మరుగుదొడ్ల ఉపయోగం, నీరు-చెట్టు, ఫారంఫాండ్స్ తదితర ప్రభుత్వ పథకాలపై నాటక ప్రదర్శన చేయించారు.

ఏ.కిస్తీపురంలో..

వింజమూరు, జనవరి 6: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందాలని జడ్పీటీసీ సభ్యుతిడు పీవీ నారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని ఏ.కిస్తీపురంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.పద్మ, తహసీల్దారు మస్తానయ్య, ఎంఈవో మాలకొండరావు, ఎస్.శ్రీనివాసరావు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

బండకిందపల్లిలో..

దుత్తలూరు, జనవరి 6: మండలంలోని బండకిందపల్లి, బ్రహ్మేశ్వరం గ్రామాల్లో జన్మభూమి-మావూరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపకార వేతనాలు ఉదయగిరి ఏఎంసీ వైస్ చైర్మన్ పేలపూడి వెంకటరత్నం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు, తహసీల్దారు రామకృష్ణ, సర్పంచు బొమ్మిరామిరెడ్డి, ఎంపీటీసీ పులివర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పామూరుపల్లిలో..

వరికుంటపాడు, జనవరి 6: మండలంలోని పామూరుపల్లి, మహమ్మదాపురం, యర్రంరెడ్డిపల్లి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ చంద్ర మధుసూదనరావు, టీడీపీ మండల కన్వీనర్ యర్రా చినబ్రహ్మయ్య పాల్గొని మాట్లాడారు. అనంతరం రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతన, రుణవిముక్తి పత్రాలు, చంద్రన్న సరుకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, ఎంపీడీవో గోపీనాథ్, తహసీల్దారు శ్రీనివాసులు, ఏవో రాధ, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు ముజ్జే లక్ష్మీనారాయణ, లోకసాని రవికుమార్, నూనె ప్రసాద్ పాల్గొన్నారు.

‘ఉపాధి’ కూలి చెల్లించాలి

వరికుంటపాడు, జనవరి 6: మండలంలోని తోటలచెరువుపల్లి, తూర్పుబోయమడగల గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనుల్లో ఏళ్ల తరబడి కూలీలకు నగదు అందలేదని పలువురు వాపోయారు. ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో డీఆర్పీలు కరుణాకర్, రాములు మాట్లాడుతూ తోటలచెరువుపల్లిలో 94 ఇంకుడుగుంతలకు నగదు అందకపోగా, 17 ఫారంఫాండ్స్ అనవాళ్లే కనిపించలేదన్నారు. అలాగే 88 మంది కూలీలకు రూ.2,73,925 ఏడాది దాటినా చెల్లింపులు జరగలేదు. వీటికితోడు మొక్కల పెంపకం, చెక్‌డ్యాం పూడికతీత పనుల్లో కూడా లోపాలున్నట్లు గుర్తించామన్నారు. తూర్పుబోయమడగలలోనూ 39 ఇకుండు గుంతలకు నగదు అందకపోగా 12 ఫారం ఫాండ్స్‌ను యంత్రాలతో చేసినట్లు నిర్ధారించామన్నారు. రామాపురం, జడదేవి, నార్త్‌కృష్ణంరాజుపల్లి, గణేశ్వరాపురం, తూర్పుచెన్నంపల్లి గ్రామాల్లోనూ గ్రామసభలు నిర్వహించామన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న డీఆర్పీ

బీసీ-బీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి

ఉదయగిరిరూరల్, జనవరి 6: మండలంలోని దూదేకులానికి బీసీ-బీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని దూదేకుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ ఖాజారంతుల్లా శనివారం తహసీల్దారు వెంకటసునీల్‌కు వినతిప్రతం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీసీ-బీ సర్టిఫికెట్లు రెవెన్యూ అధికారులు మంజూరు చేసేవారని, ప్రస్తుతం మంజూరు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండల పరిధిలోని వెంగళరావునగర్, అయ్యవారిపల్లి, కొత్తపల్లి, కృష్ణంపల్లి, గండిపాళెం గ్రామాల్లో దూదేకులు నివసిస్తున్నారన్నారు. దీనికి స్పందించిన తహసీల్దారు విచారించి మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మాదాల సంస్మరణ సభకు తరలిరండి

ఉదయగిరి, జనవరి 6: ఆంధ్రసేన ఉద్యమనేత, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే, దివంగత మాజీ మంత్రి మాదాల జానకిరాం సంస్మరణ సభ ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు మాదాల రామచంద్ర, మదన్‌మోహన్ తెలిపారు. శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ ఈ సభకు అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదాల అభిమానులు షేక్ రియాజ్, మన్సూర్, నవాజ్, అలంబాబు, శ్రీనివాసులు, ఖాజా, సుంకర సత్యం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాదాల కుటుంబ సభ్యులు

సంక్షిప్తం

ప్రభుత్వ ఫలాలు అందరికీ అందాలన్నదే ధ్యేయం

అల్లూరు, జనవరి6 : ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ ఫలాలు ప్రతీఒక్కరికి అందేలా చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఇన్‌చార్జి తహసీల్దారు అబ్దుల్ హమీద్ పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని నార్తుమోపూరులో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. పింఛన్లు, చంద్రన్నబీమా, రేషన్ కార్డులు, పొదుపు మహిళలకు రుణాలు, తదితర సంక్షేమ ఫలాలు ప్రతిఒక్కరికి అందేవిధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. సమాజం పరిశుభ్రంగా ఉండాలన్నదే ముఖ్య ఉద్దేశంగా ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఐకేపీ ఏపీఎం చంద్రన్న కానుకపై వివరించారు. అనంతరం విద్యార్థులు పాటలు పాడడం, నృత్యాలు చేసి ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ బ్రహ్మయ్య, స్థానిక నాయకులు రేబాల శంకర్‌రెడ్డి, పఠాన్ అబ్దుల్, అన్ని శాఖల అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా పత్రాలను అందజేస్తున్న అధికారులు

నేడు పాఠశాలలు యథావిధిగా నిర్వహించాలి

సీతారామపురం, జనవరి 6: మండలంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగే పంచాయతీల్లో ఆదివారం ప్రభుత్వ పాఠశాలలు యథావిధిగా నిర్వహించాలని ఎంఈవో షేక్ మస్తాన్ వలి శనివారం తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దేవమ్మచెరువు, వేంపల్లితోక, బాలాయపల్లి, రంగనాయుడుపల్లి గ్రామాల్లోని ఐదు పాఠశాలలు పనిచేయడమేకాక మధ్యాహ్న భోజనం కూడా విద్యార్థులకు అందించాలన్నారు.

షాదీమంజిల్ ఏర్పాటు చేయండి

ఉదయగిరి, జనవరి 6: నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో ముస్లింలకు షాదీమంజిల్ ఏర్పాటు చేయాలని వైసీపీ నాయకులు గడియాల్చీ ఎస్థానీ బాషా శనివారం ఓ ప్రకటనలో కోరారు. స్థానిక ముస్లింలకు వివాహాలు జరుపుకొనేందుకు ఇళ్లల్లో సరైన సౌకర్యాలు లేక రోడ్లపై చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి షాదీమంజిల్ ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన కోరారు.

దాసరిపల్లిలో నేడు గ్రామసభ

ఉదయగిరి, జనవరి 6: మండల పరిధిలోని దాసరిపల్లిలో ఆదివారం జన్మభూమి-మాఊరు గ్రామసభ జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో ఫణిపవన్‌కుమార్ శనివారం తెలిపారు. గ్రామసభకు మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

నూరుశాతం పింఛన్ల ఘనత టీడీపీదే : ఎమ్మెల్యే బొల్లినేని

కలిగిరి, జనవరి6: అర్హులైన వారికి నూరుశాతం పెన్షన్లు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందని ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. కావలి ముస్తాపురంలో శనివారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లినేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామానికి వరాల జల్లు కురిపించారు. కలిగిరి-సంగం రహదారినుంచి గ్రామంలోకి 1.6కిలోమీటర్లు తారు రోడ్డుపనులకు నిధులు మంజూరయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా గ్రామంనుంచి శ్మశానానికి దారి సౌకర్యం కల్పిస్తామన్నారు. గ్రామంలో నూరుశాతం పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మాలెపాటి వెంకటసుబ్బయ్య, ఎంపీపీ మద్దసాని వెంకటేశ్వరరావు, టీడీపీరైతుసంఘ జిల్లా అధ్యక్షుడు బీవీ రామారావు, టీడీపీ మండల కార్యదర్శి పేరిచర్ల వెంకటసుబ్బారావు, ఎఫ్‌సీఐ డైరెక్టర్ రైతు నరేంద్ర, ఉదయగిరి ఏఎంసీ ఛైర్మన్ ఎం వెంకటరెడ్డి, కావలి ఏఎంసీ వైస్ ఛైర్మన్ బిజ్జం కృష్ణారెడ్డి, చీమల తాతయ్య, పోలవరపు సుబ్బానాయుడు, మేదరమెట్ల సుబ్బరామనాయుడు, మల్లినేని శ్రీనివాసులునాయుడు, కిలారి కొండపనాయుడు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు



పొదుపు మహిళలకు పావలా వడ్డీ మంజూరు పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ పథకాలకు వైసీపీ వారు అర్హులు కారా?

కలిగిరి, జనవరి5: వైసీపీకి చెందిన వారు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాదా అని జన్మభూమి-మా ఊరు గ్రామసభలో అధికారులను సర్పంచు అక్కెం రావమ్మ భర్త హజరత్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. వృద్ధులకు, వితంతువులకు వస్తున్న పింఛన్లను నాలుగేళ్ల నుంచి ఆపివేసి తిరిగి ఇవ్వకుండా జన్మభూమికమిటీ సభ్యులు నానాఇబ్బందులకు గురిచేస్తున్నారని అధికారులతో వాగ్వాదానికి దిగారు. పింఛన్లు ఆపివేయడంతో నాలుగేళ్ల నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు నిర్దిష్టమైన హామీ ఇవ్వాలంటూ సభను అడ్డుకునే ప్రయత్నం చేశారు. జన్మభూమి కమిటీ సభ్యులతో చర్చించి అర్హులకు తప్పక న్యాయం చేస్తామని ఎంపీడీవో హామీ ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది. గ్రామంలో పక్కా గృహాలు కావాలన్నా, మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నా అనుమతులు లభించడంలేదని పలువురు అధికారులకు తెలిపారు.



పింఛన్లు విషయమై అధికారులను నిలదీస్తున్న హజరత్‌రెడ్డి

గుండెపోటుతో మెకానిక్ హఠాన్మరణం

కలిగిరి, జనవరి6: స్థానిక ఒమెగా ఎలక్ట్రానిక్స్ యజమాని ఎలీషాబాబు(44) శనివారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. వివరాలమేరకు ఎలీషాబాబు కుమారుడితో కలిసి మోటార్ సైకిల్‌పై పని నిమిత్తం నెల్లూరు వెళ్లేవారు. శనివారం కుమారుడు బస్సులో వెళ్లగా ఎలీషాబాబు మోటార్‌సైకిల్‌పై నెల్లూరు బయలుదేరాడు. కలిగిరి-సంగం రహదారిలో హైస్కూల్ దాటగానే ఫోన్ రావడంతో మోటార్‌సైకిల్ ఆపి ఫోన్ మాట్లాడం జరిగింది. తిరిగి బయలుదేరుదామని మోటార్‌సైకిల్ ఎక్కేసమయంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే రోడ్డుపై పడిపోయాడు. రోడ్డు విస్తరణ పనులుచేస్తున్న జేసీబీ సిబ్బంది 108వాహనానికి సమాచారం అందించారు. 108సిబ్బంది పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు పేర్కొన్నారు. ఎలీషాబాబుకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి



మాట్లాడుతున్న జడ్పీటీసీ దామా మహేశ్వరరావు

కొండాపురం. జనవరి6: సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతుందని జడ్పీటీసీ దామా మహేశ్వరరావు అన్నారు. శనివారం ఎంపీడీవో జీ.పిచ్చిబాబు అధ్యక్షతన చింతలదీవి గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. తమ గ్రామంలో ఒక్కరికైనా రాయితీరుణాలు రాలేదంటూ బీసీ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పలువురు అధికారులను నిలదీశారు. అలాగే సోమశిల ఉత్తరకాలువకు సంబంధించి పొలాలకు రాకపోకలకు బ్రిడ్జిలు నిర్మించకుండా కాలువపనులు జరగనివ్వమన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బొట్లగుంట హరిబాబు, చింతలదీవి సర్పంచ్ ఓరుగుంటి అంకమ్మ, నాయకుడు ఓరుగంటి కొండయ్య, జన్మభూమి కమిటీసభ్యుడు గోరంట్ల మాలకొండయ్య, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ క్రిష్ణయ్య, మండలపరిషత్ ఉపాధ్యక్షుడు పోలినేని చంద్రబాబునాయుడు, పోలినేని రమేష్, తెలుగుయువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

ఆరుబయట మలవిసర్జనతో రోగాలు



ఉదయగిరి: క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు



సీతారామపురం: బుర్రకథతో అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

ఉదయగిరి, జనవరి 6: ఆరుబయట మలవిసర్జనతో అంటురోగాలు సోకే ప్రమాదముందని హెచ్ఎం గాజుల ఫారుఖ్‌అలి అన్నారు. శనివారం మండలంలోని దాసరిపల్లిలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ఆత్మగౌరవంపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నఖీబ్‌సలీం, గడియాల్చీ షఫీఅహమ్మద్, హజరత్, సూర్యబాబు, సుబ్బరాయుడు, వాణి, దిల్షాద్‌బేగం, జన్మభూమి నోడల్ అధికారి శోభన్‌బాబు పాల్గొన్నారు.

సీతారామపురం, జనవరి 6: మండలంలోని అయ్యవారిపల్లిలో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో మానవహారం ఏర్పాటు చేసి బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు వివరించారు. అనంతరం బుర్రకథ రూపంలో నాటక ప్రదర్శించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా వితరణ

సీతారామపురం, జనవరి 6: మండలంలోని అయ్యవారిపల్లి ప్రాథమిక పాఠశాలకు శనివారం మాజీ సర్పంచు పిన్నిబోయిన రమణయ్య బీరువా వితరణ చేశారు. ఉపాధ్యాయుల కోరిక మేరకు విద్యార్థుల రిజిస్టర్లతోపాటు సామగ్రిని భద్రపర్చుకొనేందుకు జన్మభూమిలో అధికారుల సమక్షంలో పాఠశాలకు బీరువా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో షేక్ మస్తాన్‌వలి, హెచ్ఎం వెంకటాద్రి, సర్పంచు దుర్గారావు పాల్గొన్నారు.



బీరువా అందిస్తున్న రమణయ్య

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

సీతారామపురం, జనవరి 6: ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులు వినతిపత్రం అందచేశారు. మండలంలోని అయ్యవారిపల్లిలో సర్పంచు దుర్గారావు అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అలాగే దేవమ్మచెరువులో జరగాల్సిన జన్మభూమి కార్యక్రమం అనివార్య కారణాలతో ఆదివారానికి వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు కోటేశ్వరరావు, ఎంపీడీవో కిరణ్ కుమార్, ఎంఈవో మస్తాన్‌వలి, ఏపీఎం వైనారూత్, ఏవో వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు వినతిపత్రం అందచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు

ఉపాధి హామీ పనుల పరిశీలన

సీతారామపురం, జనవరి 6: మండలంలోని నెమళ్లదిన్నెలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం జన్మభూమి ప్రత్యేకాధికారి రాజశేఖర్‌రెడ్డి పరిశీలించారు. పూడికతీత పనులు తనిఖీ చేసి కూలీలకు ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించారు. కొలతల ప్రకారం పని చేసినప్పుడే పూర్తిస్థాయిలో కూలి గిట్టుబాటవుతుందని సూచిస్తూ ఉపాధి పథకం ద్వారా చేపట్టే పలు రకాల పనులపై అవగాహన కల్పించి మస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం సోంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేసి చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త పాల్గొన్నారు.



కూలీలకు అవగాహన కల్పిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

విద్యార్థుల క్షేత్ర పర్యటన

గూడూరు, జనవరి 6: నెల్‌క్యాస్ట్ కర్మాగారాన్ని నారాయణ ఇంజ నీరింగ్ కళాశాల ఫైనలియర్ ఈఈఈ విద్యార్థులు సందర్శించినట్లు కళాశాల మేనే జింగ్ సెక్రటరీ వినయ్‌కుమార్ తెలిపారు. దీంతో విద్యార్థులకు కర్మాగారాల ఉత్పత్తులు, వాటి తయారీ విధానం, అమలవుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలుగుతుందన్నారు.



టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం



పారిచెర్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్



గర్భిణులకు సారె అందజేస్తున్న ఎమ్మెల్యే తదితరులు



గూడూరులో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పొనకా దేవసేన

గూడూరు, జనవరి 6: టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని పారిచెర్ల గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో రూ.30 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పేదలను ఆదుకునేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేయడంతోపాటు, నియోజకవర్గంలోని వితంతువు, వికలాంగులందరికీ పింఛన్లు అందజేస్తామన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించి పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొమ్మిరెడ్డి పద్మ, వైస్ ఎంపీపీ మట్టం శ్రావణి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొండూరు వెంకటేశ్వర్లురాజు, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, సర్పంచు ముప్పాళ్ల వెంకటేశ్వర్లురాజు, డీటీ శైలకుమారి తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని అయ్యవారిపాళెం, పోటుపాళెం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. పట్టణంలోని 16,17,18,19 వార్డులకు సంబంధించి చిల్లకూరు శేషమ్మ, ఎస్ఎంజీ పాఠశాలల ఆవరణలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పొనకా దేవసేన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా పేదలను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబునాయుడు ఆహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు వాసిలి పావని, పిళ్లేల శ్రీదేవి, కొణతం లక్ష్మీ, పులిమి శ్రీనివాసులు, బాలిబోయిన రమేష్, కోడిపర్తి కల్పన, నాయకులు కొణతం సురేష్, పిళ్లేల శ్రీనివాస్, ఏఈ మునీంద్ర పాల్గొన్నారు.

చిల్లకూరులో....

మండల పరిధిలోని తొణుకుమాల, కమ్మవారి పాళెం, నెలబల్లి రెట్టపల్లి గ్రామాల్లో ఎంపీపీ రమాదేవి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి జన్మభూమి ద్వారా రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పెనుబోలు జానకిరామిరెడ్డి, చిల్లకూరు పట్టాభి రెడ్డి, పారిచెర్ల శ్రీరామచంద్రయ్య, అన్నంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సునీతమ్మ, వెంకటేశ్వర్లు నాయుడు, చిట్టేటి నారాయణ పాల్గొన్నారు.

వాకాడు జనవరి 6: జన్మభూమి-మాఊరు కార్యక్రమం పేదలకు వరమని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి, దుగరాజపట్నం సర్పంచు దోసకాయల కృష్ణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో తహసీల్దారు లావణ్య, అన్నిశాఖల అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలకు చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులను, పంపిణీ చేశారు. తిరుమూరు పంచాయతీలో ఎంపీడీవో ప్రమీల రాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. టీడీపీ యువత అధ్యక్షుడు కుంచం దయాకర్, సర్పంచు పాల్గొన్నారు.

గూడలి(కోట),జనవరి 6 : గూడలి, వెంకనపాళెం గ్రామాల్లో సంక్రాంతి కానుకలు, కొత్తరేషన్ కార్డులు, వెలుగు పథకం కింద మంజూరైన చెక్కు పంపిణీ చేశారు. ఆయా గ్రామ సభల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీమంతాలకు తహసీల్దార్ కోసూరు రాజ్యలక్ష్మి, ఎంపీడీవో బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మధుయాదవ్, సర్పంచులు పనబాక విజయలక్ష్మి, గౌరాబత్తిన శారదమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పల్లెమల్లు లక్ష్మమ్మ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గౌరాబత్తిన సోమశేఖర్, వెంకట కృష్ణారెడ్డి, రఘునాథ్ రెడ్డి, కాపులూరు సతీష్, పనబాక వెంకయ్య తదితరులు సారె పంపిణీ చేశారు.

స్వాహా చేసిన రుణాలు చెల్లించాలి

పొదుపు సంఘం నాయకురాలు స్వాహా చేసిన సొమ్మును రికవరీ చేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంకన్నపాళెం గ్రామసభలో సర్పంచు పనబాక విజయలక్ష్మి నిలదీశారు. తక్షణం నిధులు రికవరీ చేయాలని, లేకపోతే పరిస్థితితులు వేరుగా వుంటాయని హెచ్చరించారు..



కోట: జన్మభూమి గ్రామ సభల్లో మాట్లాడుతున్న ఎంపీడీవో బ్రహ్మయ్య



వెంకన్నపాళెంలో సీమంతాలు చేస్తున్న తహసీల్దార్, టీడీపీ నాయకులు



వాకాడు: సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులతో సర్పంచు కృష్ణమూర్తి

సంక్షిప్తం

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం అవసరం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్లు జనార్దన్‌రెడ్డి, రోహిణి

గూడూరు(రూరల్), జనవరి 6: విద్యార్థులకు విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం సామాజిక చైతన్యం అవసరమని ప్రముఖ వైద్యుడు జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక డీఎన్ఆర్ కమ్యూనిటీ హాలులో రోటరీ క్లబ్, ఇన్నర్‌వీల్‌క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ కల్చరల్ ఫెస్టివల్ - వినోదిని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు ప్రాధాన్యత నిస్తూనే లలిత కళల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. సంగీతం సాహిత్యం, నాట్యం తదితర అంశాలపై అభిరుచులు పెంచుకోవడం ద్వారా చదువులలో మరింత పరిణితి సాధించవచ్చునన్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మునిగిరీష్ మాట్లాడుతూ గత 19 ఏళ్లుగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. కార్యక్రమంలో డాక్టర్ రోహిణి, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మునిరాజ, బాలకృష్ణంరాజు, బీ శ్రీకాంత్‌రెడ్డి , దశరధరామిరెడ్డి, జానకిరామిరెడ్డి, హరిప్రసాద్, ప్రభారెడ్డి, విష్ణువందన తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు వ్యాస రచన పోటీ



వ్యాస రచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

తిన్నెలపూడి(కోట), జనవరి 6 : తిన్నెలపూడి ప్రాథమికోన్నతపాఠశాలలో శనివారం హెచ్ఎం విజయభాస్కర్, వీఆర్వో మస్తానయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, క్రీడా పోటీలు నిర్వహించారు .జన్మభూమి స్ఫూర్తితో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం తెలిపారు. ఆయా పోటీల్లో విజేతలకు సోమవారం తిన్నెలపూడిలో నిర్వహించే గ్రామ సభలో బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. స్థానిక ఉపాధ్యాయులు . తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలి

గూడూరు, జనవరి 6: మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొనకా దేవసేన అన్నారు. శనివారం స్థానిక డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివేకానంద జయంతి యువ జనోత్సవాలు, సంక్రాంతి సంబరాల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశం గొప్పతనాన్ని స్వామి వివేకానందుడు ప్రపంచానికి చాటిచెప్పి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంతోపాటు వారిలో దేశభక్తిని పెంపొందించేందుకు, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు ఏబీవీపీ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ధర్మరాజుల స్వామి ఆలయ ట్రస్టు చైర్మన్ వాటంబేడు శివకుమార్ మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో రాణించాలన్నారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ 1949లో ఏర్పడిన ఏబీవీపీ వివేకానందుని బాటలో నడుస్తోందన్నారు. విజేతలకు బహుమతులను అందజేసి, ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భారతీలక్ష్మి, ఏబీవీపీ డివిజన్ కార్యదర్శి మనోజ్‌కుమార్, దొరబాబు, షంషీర్, బండి విజయమ్మ, చిన్నా సూర్య, కోటయ్య శశి, కీర్తి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్‌పర్సన్ పొనకా దేవసేన

దాడులు గర్హనీయం

కోట, జనవరి 6 : ఇంజనీరింగ్ కళాశాల సిబ్బందిపై దాడులు బాధాకరమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దామా అంకయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు కాలేషా, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సీవీఆర్ కుమార్ అన్నారు. కోట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంకమరాజు, ఆదెయ్య, వేణు, వాసు, దినేష్‌ను శనివారం వారు పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ బోధనేతర సిబ్బందిపై దాడులు మంచి పద్ధతి కాదన్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు రాయపు ఆదెయ్య, ఎస్‌బాబు రావు జి రమణయ్య పాల్గొన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న ఏఐటీయూసీ నాయకులు



ఆర్థిక సాయం

గూడూరు. జనవరి 6: మానవతా . దృక్పథంతోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రీన్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు జలీల్ అహ్మద్ అన్నారు. శనివారం పట్టణంలోని చిన్నమసీదు వీధికి చెందిన బీబీ జాన్ కేన్సర్ వ్యాధితో బాధపడుతుండటంతో వైద్యఖర్చుల కోసం రూ.20 వేలు అందజేశారు.

బ్యాంకు అధికారుల తీరుతో

నత్తనడకన గృహ నిర్మాణం

చిల్లకూరు, జనవరి 6: బ్యాంకు అధికారుల తీరుతో పేదోడి సొంతింటి కల కలగానే మిగిలేలా ఉంది. ప్రభుత్వం మాత్రం అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా గృహలు కేటాయిస్తామని ప్రకటించింది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ హామీ సక్రమంగా అమలు కావడం లేదు. బ్యాంకు అధికారులు లబ్ధిదారునికి వచ్చిన మొత్తాన్ని అప్పు కింద జమ చేస్తుండడంతో ఇళ్ల నిర్మాణం నత్తనడన సాగుతోంది.

మండలంలో 2016-17 సంవత్సరానికి ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా 245 ఇళ్లు మంజూరయ్యాయి. 130 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. పీఎంఎవై పథకం ద్వారా 115 ఇళ్లు మంజూరైతే 59 ఇళ్లు పూర్తయ్యాయి. 2017-18 సంవత్సరానికి గాను 132, 2018-19 సంవత్సరానికి 263 'ఎన్టీఆర్' ఇళ్లు మంజూరు



పిల్లర్ స్థాయిలో నిలచిపోయిన ఇల్లు

అయ్యాయి. ఈ ఇళ్ల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయి. నాలుగు విడతలుగా లబ్ధిదారునికి బిల్లులు చెల్లిస్తున్నారు. మొదట బేస్‌మట్టానికి రూ. 20వేలు, గోడలకు రూ. 29వేలు, శ్లాబుకు రూ. 38వేలు, పూతలకు రూ. 11వేల చొప్పున లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నారు. పక్కా గృహం నిర్మాణానికి ప్రభుత్వం రూ. 1.50 లక్షలు చెల్లిస్తుంది. ఇందులో 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ' ద్వారా 50 వేలు రూపాయలు అందుతుంది. ఈ మొత్తంలోనే లబ్ధిదారుడు ఇల్లుతోపాటు మరుగుదొడ్డి కూడా నిర్మించుకోవాలి. 1000 ఇటుకలు రూ.6000 వేల ధర పలుకుతోంది. సిమెంటు బస్తా రూ.350కు చేరింది. నిర్మాణ సామగ్రి ధర ఆకాశాన్నంటడంతో పేదవాడు ఇల్లు కట్టాలంటే తీవ్ర కష్టాలు పడుతున్నాడు. ప్రభుత్వం ఎంతో కొంత నగదు ఇవ్వడంతో వేడి నీళ్లకు చన్నీళ్లు తోడు అన్న చందాన లబ్ధిదారుడు అప్పు చేసైనా ఇల్లు కట్టుకుంటున్నాడు. బిల్లులు ఇవ్వడంలో



బేస్‌మెంట్ స్థాయిలో నిలిచిపోయిన నిర్మాణం

బ్యాంకు అధికారులు మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఎవరైనా లబ్ధిదారులు బ్యాంకులో అప్పు ఉండటంతో వచ్చిన బిల్లును అప్పుకు జమ చేస్తున్నారు. స్థానిక దళితవాడకు చెందిన నవరంజి బేస్ పూర్తి చేశాడు ప్రభుత్వం నేరుగా ఆయన బ్యాంకు ఖాతాకు రూ. 15వేలు జమచేసింది. బ్యాంకు అధికారులు పాతబాకీకి జమచేస్తామని చెప్పడంతో ఆందోళనకు గురయ్యాడు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ తరహా చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

వచ్చిన నగదు తీసుకుంటే ఎలా?



పక్కాగృహం ఖాతాలో పడిన నగదును బ్యాంకు అధికారులు అప్పులకు జమ చేస్తే ఇల్లు ఎలా కట్టుకోవాలి. అధికారులు పేదవాడికి న్యాయం జరిగేలా చూడాలి.

- నవరంజి, లబ్ధిదారుడు

పేదలను ఇబ్బంది పెట్టకూడదు

బ్యాంకు అధికారులు పేదలను ఇబ్బంది పెట్టకూడదు. కేవలం గృహాల కోసం కాకుండా వచ్చిన నగదు కాకుండా మరే నగదు అయినా తీసుకుంటే సబబుగా ఉంటుంది. ఇప్పటికే పలువురు పొదుపు వారు సైతం అవస్థలు పడుతున్నారు.

- వెంకటేశ్వర్లు

సంక్షిప్తం

ముగ్గుల పోటీ



బహుమతులు పంపిణీ చేస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

సూళ్లూరుపేట, జనవరి 6: సూళ్లూరుపేటలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆర్కె ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆవరణలో జరిగిన ఈ ముగ్గుల పోటీలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. పీ.విజయ ప్రథమ బహుమతి, బీ. స్వరూప ద్వితీయ బహుమతి, డీ.తులసీ తృతీయ బహుమతి, వీ.చాందిని ప్రోత్సాహక బహుమతిని గెలుచుకున్నారు. జిల్లా సరస్వతీ విద్యాపిఠం అధ్యక్షుతిడు శేషారెడ్డి పాల్గొని ముగ్గులు మనసంప్రదాయమని, పైగా సూక్ష్మక్రిములు వ్యాపించకుండా ముగ్గులు నిరోధిస్తాయని వివరించారు. ఎస్ తంబి రెడ్డి, భజరంగదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగరాజపురం వాసులకు పట్టాల పంపిణీ



నెల్లూరుకు వెళుతున్న వైస్ చైర్‌పర్సన్ గరిక ఈశ్వరమ్మ తదితరులు

సూళ్లూరుపేట, జనవరి 6 : సూళ్లూరు నాగరాజపురంలో నివసిస్తున్న 16 మందికి నెల్లూరులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఇటీవల ప్రభుత్వం రెగ్యులైజేషన్ కింద పలువురికి ఇంటి పట్టాలను అందించేందుకు ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా నాగరాజపురంకు చెందిన 16 మంది తాము నివసించే స్థలానికి పట్టా కోసం దరఖాస్తు చేసుకోగా అధికారులు వారికి పట్టాలు మంజూరు చేశారు. నెల్లూరులో వీరికి పట్టాలు సీఎం అందజేయనున్నడంతో వైస్ చైర్ పర్సన్ గరిక ఈశ్వరమ్మ, ప్రత్యేక వాహనంలో వారిని నెల్లూరుకు తీసుకువెళ్లారు.

ఎమ్మెల్యేకు సన్మానం

రాపూరు, జనవరి 6: వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను ఆయన నివాసగృహంలో శనివారం ఏఎంసీ మాజీ చైర్మన్ చెన్ను బాలకృష్ణారెడ్డి కలుసుకుని శాలువా, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

పూడిక తీయరు.. మురుగు పారదు!

» దుర్వాసనతో ప్రజల అవస్థలు » దోమల ఉధృతితో నిద్రాభంగం





దళిత వాడలోని పాఠశాల, అంబేద్కర్ భవన్ సమీపంలో దుస్థితిలో మురుగు కాలువలు

వాకాడు జనవరి 6: పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వాకాడులోని మురుగు కాలువలు అధ్వానంగా మారాయి. నిర్మాణ సమయంలో క్రమపద్ధతి పాటించక పోవడంతో డ్రైనేజి కాలువలు అస్తవ్యస్తంగా నిర్మిచడంతో మురుగు సాఫీగా ప్రవహించడం లేదు. దీనికి తోడు ఎప్పటి కప్పుడు పూడిక తొలగించకపోవడంతో పరిస్థితి అధ్వానంగా మారింది. కాలువల నుంచి వచ్చే దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు దోమలు పెరిగి పోవడంతో రాత్రుళ్లు నిద్రపోకుండా గడపాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త సంపద కేంద్రాలు, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లాంటి కార్యక్రమాలను ప్రభుత్వాలు ముమ్మురంగా చేపడుతున్నా క్షేత్ర స్థాయిలో అవి అమలుకు నోచుకోవడం లేదనడానికి వాకాడు పంచాయతీ నిదర్శనంగా నిలుస్తోంది. స్థానిక సమస్యలపై అధికారులను అడిగితే తప్ప పని చేసే పరిస్థితి లేదని, చేసినా నామమాత్రంగా ఉంటున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ పాలకులు అధికారులు స్పందించి మురుగు కాలువల్లో పూడిక తీయించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

కోనలో నృసింహుడి నిజరూప దర్శనం



తిరుచ్చి ఉత్సవంలో నృసింహస్వామి

పెంచలకోన (రాపూరు) జనవరి 6: పెంచలకోన క్షేత్రంతో పెనుశిల లక్ష్మీనృసింహుడుకి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి నిజరూపదర్శనం కల్పించారు. తెల్లవారుజాము న తిరుప్పావై పఠించారు. ఉదయం 11 గంటలకు శ్రీవారి కల్యాణ మండపంలో దేవేరులతో కల్యాణం, సాయంత్రం తిరుచ్చి ఉత్సవం, సహస్ర దీపాలంకారసేవ, ఊంజల్‌సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే నాయీబ్రాహ్మణులకు సముచిత స్థానం

» నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు

నాయుడుపేటరూరల్, జనవరి 6 : నాయీబ్రాహ్మణులకు గత ప్రభుత్వాలలో ఏనాడూ తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నాయీబ్రాహ్మణులను గుర్తించి సముచిత స్థానం కల్పించారని, ఆ ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు అన్నారు. నాయుడుపేట ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం టీడీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, నాయీబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు వినుకొండ ధనంజయ ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ నాగేశ్వరరావును ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2016-17 ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు రూ.1.95 కోట్ల సబ్సిడీ రుణాలు మంజూరు చేశారన్నారు. అలాగే 2017-18 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.2.98 కోట్ల మంజూరుచేసి నాయీబ్రాహ్మణుల సంపూర్ణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకుడు పోట్లాపూడి రాజేష్, నాయీబ్రాహ్మణసంఘ నాయకులు మస్తానయ్య, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ నాగేశ్వరరావును సన్మానిస్తున్న రాజారెడ్డి, ధనంజయ

'గంగ' ఇచ్చి పంటలను కాపాడండి



ఆరుగాలం కష్టించి సాగు చేసిన వరిపైరు కళ్లెదుట ఎండిపోతోందని, తెలుగుగంగ నీరు ఇచ్చి ఆదుకోవాలంటూ పండ్లూరు, వెంగమాంబపురం రైతులు మొరపెట్టుకుంటున్నారు. శనివారం తెలుగుగంగ 5వ బ్రాంచ్ కెనాల్ వద్ద రైతులు చెంచయ్య, రాధయ్య, తిరుపాల్‌రెడ్డి, వేణుగోపాల్, సుధాకర్, చెంగయ్య, మస్తాన్, మల్లెయ్య తదితరులు నిరసన తెలిపారు. పండ్లూరు చెరువు ఆయకట్టులో దాదాపు 750 ఎకరాల మాగాణి ఉందని, గంగకాలువ నీరందితేనే పంట చేతికందుతుందని తెలిపారు. సకాలంలో నీటిని విడుదల చేసి పంటను కాపాడాలని కోరారు.

- నాయుడుపేటరూరల్

కావలి టౌన్



చల్లా యానాదులకు దుప్పట్ల పంపిణీ

కావలి, జనవరి6: కావలి రూరల్ మండలం చెన్నాయపాలెం గిరిజన కాలనీలో చల్లా యానాదులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. అమ్మ ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది మువ్వల వెంకటనారాయణ సీతమ్మ, సుందరం నాయుడుల జ్ఞాపకార్థంగా దుప్పట్లు పంపిణీ చేశామని సంస్థ అధ్యక్షుడు మురళీ తెలిపారు.

సమాచారం

కూరగాయల ధరలు

కూరగాయ	కిలో ధర(రూ.లలో)
టమోటా	9.00
వంకాయలు	23.00
బెండకాయలు	20.00
బీరకాయలు	38.00
సొరకాయలు (ఒరటి)	13.00
బీన్స్	28.00
కాకరకాయలు	25.00
దోసకాయలు	20.00
మునగకాయలు	---
దొండకాయలు	16.00
పచ్చిమిర్చి	20.00
ఉర్లగడ్డలు	17.00
చామగడ్డలు	35.00
క్యారెట్	50.00
బీట్రూట్	27.00
ముల్లంగి	17.00
క్యాబేజీ	32.00
గోరుచిక్కుడు	22.00
అల్లం	40.00
చిక్కుడు	40.00

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

ఆర్డీవో	- 9849904054
తహసీల్దార్	-9849904063
ఆర్టీవో	-9848528360
డీఎస్పీ	-9440796333
ఒకటో పట్టణ సీఐ	-9440796312
రెండో పట్టణ సీఐ	-9440796336
రూరల్ సీఐ	-9440796334
ఎక్సైజ్‌సీఐ	-9440902521
మున్సిపల్ కమిషనర్	-9849907342
మున్సిపల్ డీఈ	-9849908033
అగ్నిమాపక అధికారి	-08626243101
పట్టణప్రణాళిక అధికారి	-9849908662
ఎంపీడీవో	-9849911737
ఎంఈవో	-9440634143
వాణిజ్య పన్నుల శాఖ	-8008111354
విద్యుత్ శాఖ డీఈ	-9440811989.
ఏడీఈ	-9440812008
వెంగళరావునగర్ సబ్‌స్టేషన్	-9490615328
పుల్లారెడ్డినగర్ సబ్‌స్టేషన్	-9490615329
మద్దూరుపాడు సబ్‌స్టేషన్	-9490615330
ముసునూరు సబ్‌స్టేషన్	-8331011824

సినిమా గైడ్

కావలి

లత ఏ/సీ :	ఒక్క క్షణం
స్రవంతి:	జూమంజి
ఎస్పీ వెంకటేశ్వర:	హలో

సోమశిల నీటి పంపిణీలో

లోపించిన సమన్వయం

- నిబంధనలు-నియంత్రణలకు అధికారులు తిలోదకం
- నీటి కోసం రైతుల ఆరాటం
- నేతలు ఒత్తిడితో దిక్కుతోచని అధికారులు
- ఎండిపోతున్న వరిపైరు
- జన్మభూమిలో ప్రశ్నిస్తున్న రైతులు



తాళ్లపాలెంలో ఎండుతున్న పైరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు (ఫైల్)

కావలి, జనవరి 3: సోమశిలలో నీరు పుష్కలంగా ఉన్నా.. నీరు పారేందుకు అనువుగా కాలువలు ఉన్నా.. నీటిపంపిణీలో అధికారులు, నేతలు, రైతుల మధ్య సమన్వయంలేక నీటి పంపిణీలో నిత్యం గొడవలు ఏర్పడుతున్నాయి. కావలి కాలువ చివరి ఆయుకట్టు వరకు సోమశిల నీరు ఇస్తామని ఐఏబిలో చేసిన తీర్మానాన్ని అమలు చేయటంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వైఫల్యం చెందారు. దీంతో కావలి కాలువ శివారు ప్రాంతంలో పంటలు ఎండిపోతున్నాయి. పార్టీలకతీతంగా ప్రాంతాల వారీగా నేతలు ఎక్కడికక్కడ తమ ప్రాంతాలకు నీరివ్వాలని కోరుతున్నారే కాని నియమ నిబంధనలను పట్టించుకోవటంలేదు. అందినోడికి పంచభక్ష పరమాన్నం, అందనివాడికి పచ్చడి మెతుకులు కూడా కరువయ్యాయన్నట్లుగా సోమశిల నీటి పంపిణీ ఉంది. అవకాశం ఉన్నవారు తమ అవసరాలకు మించి నీటిని వినియోగించుకుంటూ సాగునీటిని వృధా చేస్తుండగా చివరి ఆయుకట్టు రైతులు చుక్క నీరు కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలువల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. కావలి- ఉదయగిరి రోడ్డుకు దక్షిణం వైపున ఉన్న కావలి కాలువ రైతులు అవసరానికి మించి నీరు వినియోగించుకుంటున్నారు. పుష్కలంగా పొలాలకు నీరు పెట్టుకోవటమే కాక చెరువులను పూర్తిగా సోమశిల నీటితోనే నింపేసుకుంటున్నారు. రాజకీయ నాయకుల ఒత్తిడిలకు భయపడి అధికారులు ఎక్కడ ఎవరిని ఎదిరిస్తే తమకేమి ఇబ్బందులు వస్తాయోనని మీ చావు మీరు చావండంటూ సమస్యను గాలికి వదిలేసారు. దీంతో సాగునీటి సమస్య తీవ్రతరం కావటంతో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై కూడా పోలీసులకు ఫిర్యాదుచేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమాలను కొన్నిచోట్ల రైతులు నీటి కోసం అడ్డుకుంటుండగా మరి కొన్ని చోట్ల అధికారులను నిలదీస్తున్నారు.

కావలి ఎమ్మెల్యేపై ఫిర్యాదు

చివరి ఆయుకట్టు రైతులకు సాగునీరు సక్రమంగా అందకపోవటంతో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. కావలి మండలంలోని తాళ్లపాలెం రైతులకు సాగునీరులేక పంటలు ఎండిపోతున్నాయని అక్కడ రైతులు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి అధికారులకు చెప్పి ప్రయోజనంలేదని జలదంకి చిప్పలేరుపై నిర్మించి ఉన్న ఫైబర్ చెక్‌డాం తూములు ఆయనే స్వయంగా తీయించి వాటిని కూడా తీసుకెళ్లారు. దీంతో జలదంకి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు దీనిపై ఎమ్మెల్యే, మరికొంత మందిపై జలదంకి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. దీంతో సాగునీటి గొడవ తిరిగి తిరిగి అధికారుల మెడకు చుట్టుకుంటుందని భయపడి వెంటనే తీసుకెళ్లిన తూముల చెక్కలను తెప్పించి రాత్రికి రాత్రి మరలా బిగించి కేసు లేకుండా సర్దుబాటు చేసుకున్నారు. కావలి చెరువుకు నీరు రావటంలేదని అధికారులు చినక్రాక కింద భాగాన ఉన్న విద్యుత్ మోటార్లకు విద్యుత్ సరఫరాను మంగళవారం నిలుపదల చేశారు. దీంతో అక్కడ రైతులంతా రోడెక్కె ఆందోళన చేయటంతో మరలా విద్యుత్ సరఫరాను వదిలారు. అలాగే కావలి పెద్ద చెరువుకు నీరిచ్చేందుకు బ్రాహ్మణక్రాక మేజర్ కాలువ తూమును మూడు రోజులు బంద్ చేయటంతో ఆ మేజర్ కింద ఉన్న రైతులు సోమశిల డీఈ వద్దకు వెళ్లి ఆందోళన చేయటంతో తిరిగి ఆ కాలువకు నీరు వదిలారు. జలదంకి మండలం లింగరాజు అగ్రహారంలో ఎండిపోతున్న పంటలను సాగునీరు ఇవ్వలేదని బుధవారం ఆ గ్రామంలో జరిగే జన్మభూమిని గ్రామస్థులంతా ఐక్యతతో బహిష్కరించారు. దీంతో తహసీల్దార్ సోమశిల అధికారులు నీరు ఇస్తామని హామీ ఇవ్వడంతో మరలా జన్మభూమి కార్యక్రమాన్ని కొనసాగించారు. అలాగే కావలి రూరల్ మండలం తాళ్లపాలెంలో మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సీఆర్‌డీఏ సభ్యుడు బీద మస్తాన్‌రావు, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, కావలి ఆర్డీవో ఐ భక్తవత్సలరెడ్డిని రైతులు తమకు నీరు ఇవ్వాలని జన్మభూమిలో ప్రశ్నించారు. ఇలా నీటి సమస్య తీవ్రత వల్ల అధికారులు, రైతులు, నేతల మధ్య సమన్వయం లేక పోవటంతో సాగునీటి కోసం చివరి ఆయుకట్టు రైతులకు ఇబ్బందులు తప్పటంలేదు. సోమశిలలో నీరు పుష్కలంగా ఉండి, 1200 క్యూసెక్కులు నీరు తీసుకునే విధంగా కావలికాలువ విస్తరణ చేసి ఉన్నప్పటికి అధికారులలో ముందుచూపు, పర్యవేక్షణలేక పోవటంతో సాగునీటి ఇబ్బందులు ఏర్పడ్డాయి. అధికారుల ఇప్పటికైనా కావలి ప్రాంతానికి నీటి విడుదల విషయంలో వేగం పెంచాల్సి ఉంది.



జలదంకి మండలంలో
ఎండుతున్న వరిపైరు

జనహితం కోసమే జన్మభూమి :బీఎమ్మార్

కావలిటౌన్, జనవరి6: జనహితం కోసమే జన్మభూమి అని సీఆర్‌డీఏ సభ్యుడు బీద మస్తాన్ రావు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 24వ వార్డులో కౌన్సిలర్ ఎస్‌కే ఆయేషా అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఎమ్మార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వయస్సు పైబడిన రాష్ట్రఅభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం రోజుకు 18 గంటలు, పని చేయడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాదిరూపాయలు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. కావలి మున్సిపాలిటీని గ్రేడ్‌వన్ మున్సిపాలిటీగా ముఖ్యమంత్రి సహకారంతో చేయించగలిగామన్నారు. రూ. 60 కోట్ల నిధుల ఖర్చుతో పట్టణంలో ప్రతి ఇంటికి నీరు అందే విధంగా ప్రణాళిక రూపొందించామన్నారు. రూ. 120 కోట్లతో రెండో సమ్మర్ స్టోరేజ్‌ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ కింద కోట్లాది రూపాయలు మంజూరు చేయించి వారికి అందజేస్తున్నామన్నారు. చంద్రన్న బీమా పేదల పాలిటవరమని ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబాలను ఆదుకోగలుగుతున్నామన్నారు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాల కన్నా ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకులు పంపిణీ చేసి చిన్నారులకు అన్నప్రాసన చేసి గర్భిణులకు సీమంతం చేశారు. వారికి బీఎమ్మార్ నగదు ప్రోత్సాహ బహుమతులు అందించారు.



గర్భిణులకు పండ్లు అందిస్తున్న బీఎమ్మార్, తదితరులు

అనంతరం 20వ వార్డులో కౌన్సిలర్ పాలడుగు అనురాధ అధ్యక్షతన, 28వ వార్డులో కౌన్సిలర్ నున్నా మృదుల అధ్యక్షతన, 27వ వార్డులో టీపీవో రాజశేఖర్ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పీ అలేఖ్య, డీఈలు విజయలక్ష్మి, మదరసాఆలీ, పట్టణ జన్మభూమి కమిటీ సభ్యులు అమరా వేదగిరి, జ్యోతి బాబురావు, సెంట్రల్‌బ్యాంక్ డైరెక్టర్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుత్తికొండ కిషోర్, కౌన్సిలర్లు పులి రజని, శానం అనూష, నున్నా మృదుల, కో-ఆప్షన్ సభ్యులు నున్నా వెంకటరావు, టీడీపీ నేతలు, ఇబ్రహీం, పర్వీన్‌జానీ, కమర్‌బాబు, జెట్టి శేషారెడ్డి, పాలడుగు మురళీ, జీవన్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

కావలి, జనవరి6: రాష్ట్ర గ్రామీణ శాఖామాత్యులు నారా లోకేష్ బాబు ఈ నెల 8వ తేదీన కావలి పట్టణ, మండలంలో పర్యటిస్తున్న సందర్భంగా శనివారం సీఆర్‌డీఏ సభ్యుడు బీద మస్తాన్‌రావు పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. కావలి పట్టణ మద్దూరుపాడులో పట్టణ గృహ నిర్మాణ పథకానికి మంత్రి శంకుస్థాపన చేయనున్న సందర్భంగా అక్కడికి వెళ్లి ఏర్పాట్లను బీఎమ్మార్ పరిశీలించారు. అనంతరం కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు, చైర్‌పర్సన్ పీ అలేఖ్యకు మంత్రి పర్యటన విజయవంతానికి సంబంధించిన పలు సూచనలు చేశారు. మంత్రి మంగళవారం మధ్యాహ్నం కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో జరిగే జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో పాల్గొని అక్కడ నుంచి 4 గంటలకు కావలి పట్టణ మద్దూరుపాడులోని గృహ నిర్మాణ ప్రారంభోత్సవానికి రానున్నారన్నారు. అనంతరం అమృత్ పథకం కింద పట్టణంలో తాగునీటి పథకం కోసం స్థానిక ఫైర్ స్టేషన్ రోడ్డులో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం ముసునూరులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నెల్లూరుకు బయలుదేరనున్నట్లు తెలిపారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ నాయకులను, కార్యకర్తలను కోరారు.



అధికారులతో మాట్లాడుతున్న బీద

నూర్‌బాషా సంఘం నేతకు పరామర్శ

కావలి,జనవరి6: నూర్‌బాషా సంఘం ఏరియా ప్రధాన కార్యదర్శి షేక్ బాష ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో శనివారం సీఆర్‌డీఏ సభ్యుడు బీద మస్తాన్‌రావు ఆయనను పరామర్శించారు. స్థానిక వెంగళరావునగర్‌కు చెందిన బాష నూర్ బాష సంఘంలో కీలకమైన పదవిలో ఉండడమే కాక టీడీపీ కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. దీంతో బీఎమ్మార్ ఆయన నివాసానికి వెళ్ళి ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవాలని అభిలాషించారు.

కావలి జోన్

దగదర్తి - బోగోలు - అల్లూరు - కలిగిరి - కొండాపురం - జలదంకి

కేశవరంలో జన్మభూమి సభలు



జలదంకి, జనవరి6: జలదంకి మండలం కేశవరం, కమ్మవారి పాలెం పంచాయతీల్లో శనివారం జన్మభూమి సభలు జరిగాయి. ఈ సభలో లబ్ధిదారుల్లో రేషన్‌కార్డులు, పొదుపు మహిళలకు రుణ పత్రాలు అందించారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీడీవో రవీంద్ర, తహసీల్దార్ రామ్‌ప్రసాద్, అధికారులు, టీడీపీ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

క్రీడా విజేతలకు అభినందన సభ



క్రీడా విజేతలను సన్మానిస్తున్న అతిథులు

కావలిటౌన్, జనవరి6: శ్రీ సాయి జూనియర్ డిగ్రీ కళాశాల క్రీడా విజేతలకు శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ సభకు శ్రీ సాయి విద్యా సంస్థల డైరెక్టర్ అయ్యల్‌రెడ్డి అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా కావలి పట్టణానికి చెందిన ప్రముఖ క్రీడాకారులు, క్రీడాపోషకులు విజయ శంకర్ రెడ్డి, జిల్లా బాల్‌బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు వై మురళీరెడ్డి, సంయుక్త కార్యదర్శి డి ఫిలిప్ పాల్గొని క్రీడావిజేతలను అభినందించారు. ఒరిస్సాలో జరిగిన జాతీయ బాల్‌బాడ్మింటన్ పోటీల్లో రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటిన శ్రీ సాయి ఇంటర్ విద్యార్థిని చేవూరి శిరీష, అంతర్‌విశ్వవిద్యాలయాల టెన్నిస్ పోటీల్లో ప్రతిభ చాటిన సెకండ్ బీఎస్సీ విద్యార్థి చిన్నబాబును, ఇంటర్ అంతర్ కళాశాలల బాస్కెట్‌బాల్ పోటీల్లో విజేతలైన శ్రీ సాయి జూనియర్ కళాశాల జట్టు సభ్యులను శాలువాలు, పూలమాలలు, ట్రోఫీలు, ప్రశంసాపత్రాలతో అభినందించారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలని వినతి

కావలిరూరల్, జనవరి6: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానం రద్దు చేయాలని చెన్నాయపాలెం ఉపాధ్యాయులు శనివారం గ్రామంలో జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మలిశెట్టి సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. 1-9-2004 నుంచి ఉద్యోగంలో చేరిన వారికి ఓపీఎస్ విధానం రద్దు చేసి సీపీఎస్ విధానం అమలులోకి తీసుకురావడం జరిగిందని ఈ విధానం వల్ల ఉద్యోగ విరమణ పొందిన తరువాత భద్రత లేకుండా పోతుందని ఉపాధ్యాయులు తెలిపారు. తక్షణమే సీపీఎస్ విధానం రద్దు చేసి ఓపీఎస్ విధానం అమలు చేసేలా ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



డీటీ సురేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

నిర్వహణ భేష్



టెన్నిస్ డబుల్స్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

అండర్-16 జాతీయ టెన్నిస్ క్రీడాకారుల తల్లిదండ్రుల మనోభావం

కావలిటౌన్, జనవరి5: కావలి విశ్వోదయ టెక్నికల్ అకాడమి ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్-16 డీఆర్ మెమోరియల్ జాతీయ సిరీస్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వాహణ ప్రోత్సాహం జాతీయ స్థాయిలో భేష్‌గా ఉందని వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న క్రీడాకారుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తపరిచారు. రాష్ట్ర రాజధానుల్లో నిర్వహించాల్సిన ఈ పోటీలను జిల్లా కేంద్రం కూడా కాని కావలిలో నిర్వహించిన తీరు అద్భుతంగా ఉందని యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న వైనం అభినందనీయమన్నారు.

జాతీయ స్థాయిలో కావలి నెంబర్‌వన్



దేశంలోని అనేక నగరాల్లో జరిగిన టెన్నిస్ టోర్నమెంట్‌లలో చీఫ్ రెఫరీగా వ్యవహరించాను. ఇటువంటి సౌకర్యాలు, నిర్వహణ ఎక్కడ చూడలేదు. క్రీడాకారులకు, వారితో వచ్చిన తల్లిదండ్రులకు చక్కటి భోజన వసతి ఉచితంగా కల్పించడమే కాక నగదు ప్రోత్సాహ బహుమతులు కూడా అందిస్తు విశ్వోదయ విద్యా సంస్థల వారు క్రీడాకారులను అభినందిస్తున్న తీరు హర్షణీయం

- సోమనాథన్, బెంగాల్ చీఫ్ రెఫరీ ఐటా


మధ్య తరగతి వారికి సదవకాశం



టెన్నిస్ క్రీడ ఖరీదైంది. సామాన్య, మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ఉండదు. విశ్వోదయ లాంటి సంస్థ పేద, మధ్య తరగతివర్గాల పిల్లలను ప్రోత్సహించే విధంగా అనేక సౌకర్యాలు కల్పిస్తు ప్రతి ఏటా జాతీయ స్థాయిలో అండర్-16 టెన్నిస్ పోటీలు నిర్వహించడం శుభపరిణామం.

- ఎల్లటూరి విజయలక్ష్మీ, లక్ష్మీ సాహితీరెడ్డి (ఏపీ) తల్లి

యువక్రీడాకారులను ప్రోత్సహించేందుకే...



ఖర్చు, కష్టంతో కూడుకున్న పని అయినప్పటికి యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రతి ఏటా అండర్-16 జాతీయ టెన్నిస్ పోటీలు నిర్వహిస్తున్నాం. తాత విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు దివంగత దొడ్ల రామచంద్రారెడ్డి, తండ్రి విద్యాధర్‌కుమార్‌రెడ్డి, పెదనాన్న వినయ్ కుమార్‌రెడ్డి టెన్నిస్ క్రీడాకారులు క్రీడాపోషకులు. వారి స్ఫూర్తితోనే పోటీలు నిర్వహిస్తున్నాం.

- దొడ్ల లిఖిత్‌రెడ్డి, టోర్నమెంట్ కమిటీ డైరెక్టర్

ఏర్పాట్లు అద్భుతం



జాతీయ టెన్నిస్ పోటీల ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయి. కావలి పట్టణ ప్రజలు చూపిస్తున్న ఆదరణ ప్రోత్సాహం మరువలేం. విశ్వోదయ విద్యాసంస్థల వారు నేషనల్ కూడా కావలిలో జరిపితే పిల్లలను తీసుకుని వచ్చి ఆడిపిస్తాం.

- స్మృతి (తెలంగాణా) స్మృతిబాసిని తల్లి

క్రీడాకారులకు ప్రోత్సాహం



ఉన్నత స్థాయి జాతీయ అండర్-16 టోర్నమెంట్ కావలి పట్టణంలో ప్రతి ఏటా నిర్వహిస్తు విశ్వోదయ టెక్నికల్ అకాడమి వారు యువ క్రీడాకారులను చక్కటి ప్రోత్సాహం అందిస్తున్నారు. పిల్లలకు, వారితో వచ్చిన తల్లిదండ్రులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా భోజన సౌకర్యం, చక్కటి నిర్వహణ, బెస్ట్ అంఫైరింగ్ నిర్వాహకుల ఆప్యాయత దేశంలో ఎక్కడ చూడలేదు.

- సునైనా పతంగి అర్ణవ్ పతంగి (కర్ణాటక) తల్లి

టీడీపీతోనే సంక్షేమ పథకాల అమలు



వడ్డీలేని రుణాల పత్రాలను అందజేస్తున్న సర్పంచు, ఎంపీపీ

కావలిరూరల్, జనవరి6: టీడీపీతోనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఎంపీపీ పర్రి మహేశ్వరి పేర్కొన్నారు. కావలి రూరల్ మండలంలోని రుద్రకోట, పెదపట్టపుపాలెంగ్రామాల్లో సర్పంచులైన దేవళ్ల యానాదయ్య, నాగన్నగారి శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ లోటుబడ్జెట్‌లో కూడా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే అన్నారు. రుద్రకోటలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో వైసీపీ నేతలు గత జన్మభూమిలో అర్జీలు ఇచ్చిన వారికి కూడ ఫించనులురాలేదని అధికారులకు తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, వడ్డీలేని రుణాల పత్రాలను అందజేశారు. ఎంపీడీవో ఎల్ జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ మలిశెట్టి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు తుళ్లూరు సామ్రాజ్యం, గంగనగారి యాదగిరి, స్థానిక నాయకులు బీమా రంగారావు, తుళ్లూరు మల్లికార్జున, పీ భాస్కర్, శ్రీనివాసులు, బసవయ్య, ఏఎస్ఐవో మందాడి నరేష్, అధికారులు పాల్గొన్నారు.

బీఎమ్మార్‌కు సీఎం అభినందనలు



సీఎంకు పుష్పగుచ్ఛమందిస్తున్న బీద

కావలి,జనవరి6 : రాజధాని నిర్మాణ కమిటీ సభ్యుడు బీద మస్తాన్ రావును శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెల్లూరులో అభినందించారు. సింహపురి విశ్వవిద్యాలయ నూతన భవన ప్రారంభోత్సవానికి వెళ్లిన బీద మస్తాన్‌రావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బీఎమ్మార్ మస్తాన్‌రావు భుజం తట్టి ఆయనను అభినందిస్తు కుశల ప్రశ్నలతో సరదాగా పలకరించారు.

ప్రజాభివృద్ధి కోసమే ప్రభుత్వం పాటుపడుతోంది

బిట్రగుంట, జనవరి6: ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ మాట తప్పని సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అందజేస్తూ ప్రజాభివృద్ధి కోరుతున్నారని సర్పంచ్ కట్టేపల్లి భవాని అన్నారు. బోగోలు మండలం ఎస్వీపాలెం పంచాయతీ, సీఆర్ పాలెం పంచాయతీల్లో శనివారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఎస్వీపాలెం జన్మభూమి కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి సుమలత ఎంపీడీవో వీవీ శేషయ్య, టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, పసుపు కుంకుమ నిధుల బాండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పాస్‌పుస్తకాలు, రేషన్‌కార్డులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఆర్‌డీఏ ఏపీఎం సింహాద్రి, పేయ్యల శీనయ్య, చెంచిరెడ్డి, తదితరులు ఉన్నారు. అలాగే సీఆర్ పాలెం పంచాయతీలో సర్పంచ్ వాయినాల సురేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఎంఈవో బృందం పాల్గొన్నారు. ప్రభుత్వ ఫలాలను, పథకాలను వివరించారు.



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచు కట్టేపల్లి భవాని